VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టరు నెం A 193

భోజన,
వసతి,
సేవాసౌకర్యాలకు
హోటల్ వుడ్‌లాండ్స్
బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
నాంపల్లి - పబ్లిక్ గార్డెన్ ఎదుట - హైదరాబాద్
ప్రొప్రయిటర్: యలమంచిలి సుబ్బారావు.
Publicity Arts.

విశాలాంధ్ర

706109

సంపుటి 7 • విజయవాడ ఆదివారం ఆశ్వయుజం 6-1880 [సెప్టెంబరు 28-1958] • సంచిక 171

డాక్టరు
వి. వీరనాథుడయ్య
యం. ఎ. బి. యస్.,
వృత్తి చికిత్సలో ఒక సంవత్సరం అమెరికా, ఇంగ్లాండు చేరుటలో ఉన్నత శిక్షణపొంది మీకు లా నెం 22 న చేసిన సేవాలు అందించ వచ్చారు.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి ఆందోళన చేయండి

ద్వితీయ ప్రణాళికనుంచి తగ్గించకుండా చూడమని ఆంధ్ర ప్రజలకు శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి

దశలవారీ నిర్మాణమనే పేరుతో ప్రభుత్వం జరుపుతున్న జాప్యానికి నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నుండి తుంగభద్రఎగువ కాల్వను తొలగించి వేసే ప్రమాదం నిజంగా ఏర్పడిందనీ, అందు చేత యావదాంధ్ర ప్రజలు ముఖ్యంగా రాయలసీమ ప్రజలు ఇందుకు తీవ్రనిరసన తెలియజేయాలనీ ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఎం. పి. గారు నేడొక ప్రకటన చేశారు.

ప్రకటన ఈ విధంగా ఉంది:

"తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణం చాలా విషమావస్థలో పడింది. దీనిని ద్వితీయ ప్రణాళిక నుండి తగ్గించివేసే ప్రమాదం నిజంగా ఏర్పడింది.

నేను ఈ విషయమై కేంద్ర నీటిపారుదల శాఖకు ప్రశ్న వేయగా వారు సమాధానం యిస్తూ ఈ పథకం "పాంశికంగా సాధ్యమే"నని మాదుయేళ్ళ క్రితమే ఆమోదించినప్పటికీ, దీనిని ద్వితీయ ప్రణాళికలోనే చేర్చినప్పటికీ, యిప్పుడు అందువలన 'తుది నిర్ణయం' జరగలేదంటూ తెలియజేశారు.

ఈ కాల్వ నిర్మాణంపై తుది నిర్ణయం జరగలేదని చెబుతూ ఇప్పుడు చడీచప్పుడు లేకుండా ప్రణాళిక పరిమితులను తగ్గించడానికి వీరు చూస్తున్నారు.

"నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ అధికారులు పంపిన ఈ శాఖలను వీలును బట్టి దశలవారీగా నిర్మించాలని కోరింది" అని కూడా నీటిపారుదల శాఖవారు తెలియజేశారు. అంటే ఈ పథకాన్ని శాశ్వతంగా తొలగించాలనేదే వీరి అసలు ఉద్దేశమని వేరే చెప్పనవసరంలేదు.

ఈ ఎగువకాల్వ నిర్మాణ పనులాన్ని తగ్గిస్తున్న బాధ్యత నిజమని దీనిని బట్టి స్పష్టమవుతుంది.

"తుంగభద్ర ఎగువ కాల్వ పథకం పరిమితులను ఈ దశలో తగ్గించాలన్న మూడు ఏమీలేదు" అని వీరు చెప్పడం మాత్రే తరువాతదశలో వీలునుబట్టి దశలవారీగా నిర్మించే క్రమంలోదీనిని "తగ్గించామ"ని చావు కబురు చల్లగా చెప్పడంకోసం తప్ప వేరుకాదని తేలిపోతోంది.

'వీలునుబట్టి దశలవారీ నిర్మాణం' పేరుతో ఈ శాలువ పరిమితులను ఇక శాశ్వతంగా తగ్గించి వేస్తారు ఈ విధంగా ప్రభుత్వం రాయలసీమ ప్రజల తీవ్రనిరసనతోను, అక్కడ వ్యవసాయంతోను జూదమాడ దలచుకున్నట్టు తేటతెల్లమవుతూంది.

ఈ దశలవారీ నిర్మాణానికి ప్రభుత్వం చెబుతున్న కారణాలు కూడా చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి.

ఖర్చుపెట్టిన ధనానికి తగినంత రాబడి ఉండదని, అందుచేత దశలవారీగా నిర్మించుకుంటూ కొత్త విధానాన్ని అవలంబిస్తున్నామనీ వీరంటున్నారు. కాని ఖర్చుకు తగినరాబడి ఉండదని అనడానికి తెలుసును కదా! అస్పష్టం దీని నిర్మాణంపాంశికంగా సాధ్యమేనని ఎందుకు అంగీకరించారు? దీనికి ఒకే ఒక కారణం ఉంది. ఆ ప్రాంతానికి ఈ శాలువ కిక్కడికప్పుడే ఎట్టి ఆధారము లేదు. మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల్లో అతికక్కువ వర్షం పడేచోటు ఈ ప్రాంతం. ప్రతీయేడు సంవత్సరాలకు కనీసంబక్షసారైనా వర్షాభావం కలిగి తీవ్ర కరవుకాండ తాండవ మాడుతూంటుంది. అందుచేత ఇటువంటి అనావృష్టి ప్రాంతానికి అత్యవసరంగా నీరు సరఫరా చేయాలన్న దృష్టితోనే ఆనాడు ఈ ఎగువ కాల్వ నిర్మాణానికి ఆమోదముద్ర వేశారు

పైపెచ్చు ఇప్పుడు చెప్పే 'దశలవారీ నిర్మాణం' కూడా ద్వితీయ ప్రణాళిక కాలంలో తీసుకొనేటట్టు లేదు ప్రణాళిక పునఃపరిశీలన అనే పదమునుబట్టిన ఉత్తరకు ఈ ఎగువకాల్వ పథకం ఎర అయిందని స్పష్టంగా చెప్పవచ్చు.

నీటిపారుదల శాఖవారు చెప్పిన సమాధానంలో రాష్ట్ర ప్రణాళికలను పరిశీలించిన తరువాతే ఈ ఎగువ కాల్వనిర్మాణాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళికలో వాయిదా వేయాలా లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తామని తెలియజేశారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో ఇప్పటికల్పుకే మూడు సంవత్సరాలు ముగిశాయి. ఎన్నికల రోజులలో తమ పార్టీ ప్రచారానికి వినియోగించుకోడానికి కాలువకు శంకుస్థాపనలు చేశారు తప్పితే ఈమూడు సంవత్సరాలలోను ఒక్క పైసకూడా ఈ కాలువకోసం ఖర్చుచేయలేదు. అంటే దీనినిబట్టి ఈ కాలువ నిర్మాణాన్ని వాయిదా వేయడానికే ప్రభుత్వం చూస్తున్నట్లు స్పష్టమవుతూంది.

ఈ ఎగువకాల్వ పథకాన్ని ద్వితీయ ప్రణాళికలోకెత్తి, నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో కలిపి నిర్మించడానికి ఎంతో తీవ్రాందోళన జేసి ఆంధ్రప్రజలు కేంద్రంచే ఆమోదింపచేశారు. ఇప్పుడీ ఎగువకాల్వ పథకాన్ని వాయిదా వేయడం అంటే అది ఆంధ్రప్రజలకు ఒక సవాలుగా భావించవలసిఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 1954-55 ప్రాంతాల్లో తన రాజకీయ పబ్బం గడుపుకోడానికి ఈ ఎగువ కాలువను ఒక ప్రచారసాధనంగా నిర్గుబడిచి వినియోగించుకుంది.

అందుచేత యావదాంధ్ర ప్రజలు, ముఖ్యంగా రాయలసీమ ప్రజలు వెంటనే కదిలి, ఈ ఎగువ కాల్వ నిర్మాణాన్ని ద్వితీయప్రణాళికనుండి తగ్గించడానికి ఎంతమాత్రం అంగీకరించబోమనీ, వెంటనే దీని నిర్మాణం ప్రారంభించాలనీ వత్తిడితో ఆందోళన చేయాలని కోరుతున్నాను.

భూసంస్కరణల నెదిరించండని భూస్వాములకు మంత్రి బోధ

రాయచోటిలో తిమ్మారెడ్డిగారి సుభాషితాలు

రాయచోటి, సెప్టెంబరు 25

స్థానిక డాక్టర్ ఆర్. తిప్పారెడ్డి గారి కమ్మపల్లి నివాస సుందర్భాలో ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు రాయచోటి వచ్చారు. వారంరోజుల పురస్కరించుకొని శ్రీ తిప్పారెడ్డిగారి యింటి వద్ద శాలువాశాలాని ధనిక భూస్వాములు సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశం కొందరువందలమంది హాజరయ్యారు. ఈ సమావేశంలో తాలూకా కక్షకమితి కన్వీనర్‌ని స్థానించి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగారిని కన్వీనరుగా ఏర్పాటు చేశారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ, సమితి ఆశయాలను వివరించారు.

ఆయన ఇలా అన్నారు:

"ఆంధ్ర ప్రభుత్వం నియమించిన సెలెక్టుకమిటీవారు భూసంస్కరణలను గురించి విచారణ జరిపేటప్పుడు ప్రతిగ్రామంలోనూ మీరు వ్యతిరేకత తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వున్నదనే విషయం మీకు బాగా జ్ఞప్తి వుంచండి. మాల, మాదిగ, చాకలి, మంగలి వగైరా వృత్తులవారు వారు వారు వారి వారి వారి

తీరు - తెన్నులు

పంట మొక్కలను మించిన కలుపు మొక్కలు

ద్విసీటు పంచవర్ష ప్రణాళిక దేశాన కొక ఆశ మాపింది. కాని దేశమానించిన లక్ష్యాలు కాగాట దిగజారుతున్నాయి. ప్రణాళిక నడుస్తూ రాను రాను రాబందులకు విందుగా తూపాయిలుతోంది.

పారిశ్రామికాభివృద్ధిలో ప్రభుత్వ రంగం విస్తృత మవుతూ కీలకపాత్ర వహించాలని ప్రణాళిక ఆదేశించింది కాని వ్యక్తి లాభాన్నిగాక సమాజ క్షేమం ప్రణాళిక నడపక మూలంగా వుంటుందని చెప్పడంనిండి. ఆదాయాల్లోనూ, సంపదలోనూ సమానత్వాన్ని పెంపుచేయవలసిన అవసరం స్పష్టంగా వుండాలని తెలిపింది. దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం కల్పించింది. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సమాజ సాధించాలని మార్గం చూపింది. సోషలిస్టుతరహా సమాజ నిర్మాణం ఆశయం అని ఆశ పెట్టింది.

కాని ప్రభుత్వం తరఫున అమెరికా వెళ్ళిన ఆర్థికమంత్రి అక్షరాలయందుకు భిన్నమైన ప్రకటనలు, వాదాలు చేస్తున్నారు. ఆయన చేసిన అనేక ప్రకటనలలో కొన్ని చెప్పుతున్న విషయాలిని: "ప్రయివేటు పరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రభుత్వ దృఢసంకల్పం. విదేశీ పెట్టుబడులకు ఆకర్షణీయమైన వాతావరణాన్ని కలిగించాలని ప్రభుత్వం కోరుతోంది. ప్రయివేటు పరిశ్రమలు బాగా పనిచేయడానికి వీలైన వాతావరణాన్ని కలిగించడానికే ప్రభుత్వ రంగం ఉద్దేశించబడినది. జాతీయం చేయడం అనేది మా విధానాలలో భాగంకాదు."

మరొక కేంద్రమంత్రి పాటిల్ గారు "అలవాటైన ముద్దనోట్లోనేమొదటి వరులేక, మిగిలిన అవసరపడుతున్నదని" ప్రణాళికను గురించి యీమధ్య ఒకచోట వ్యాఖ్యానించారు. ప్రణాళికను రూపొందించడంలో ఎవరి పాత్ర ఎంతవున్నా, దానికి సారాన్ని వహించి నడిపిస్తున్న అధికారులు, మహారథులు వీరు గానే కనబడుతున్నారు.

పరదేశి లాభాలకు స్వాగతం

విదేశీ పెట్టుబడులకు అర్రులు చాచడం, అందుకు అనువైన అనేక పథకాలను కల్పించడం కాస్తి అయింది. అమెరికా వారి స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీకి పరిశోధన శాలలో కలిగిన సదుపాయాన్ని భరిస్తానని ప్రభుత్వం వాగ్దానం చేసింది. లాభం రావడం మొదలు పెట్టిన తర్వాత కూడా నిరంగా వచ్చే లాభంలో 41 శాతం అలవెన్సు అదనంగా ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నది. రాబడి ఎన్ని కూడా కొంత వదలుకుంటానని ప్రభుత్వం చెప్పింది. దయాదలచి ఆ కంపెనీ ఆ పదుపాయం అక్కర లేదన్నదట.

అమెరికానుండి ప్రయివేటు పెట్టుబడిని విశేషాలకు దిగుమతి చేసి, లాభాలను కుబేరులకుముట్టచెప్పడానికి ప్రధానంగా ఉద్దేశించబడినది ఇంటర్నేషనల్ హైనాన్సు కార్పొరేషన్. దానిప్రతిపాదనకి లాభాలకూ ఏ యిబ్బందీ కలగకుండా కార్పొరేషన్ ఆస్తిపాస్తులపై పన్నుల పడకుండా, దానిఉద్యోగులకు ప్రత్యేక రక్షణలిస్తూ ఒకవారం పార్లమెంటులో ఒక శాసనం జరిగింది. ప్రతిపక్షాలు ఎంత ప్రతిఘటించినా ప్రయోజనం లేకపోయింది. మన దేశానికి ఎగుమతి దిగుమతులవిషయంలో చెల్లించుకున్న ఓడకిరాయి 80 కోట్లవరకు వున్నది. మన దేశపుఓడలంపాదిస్తున్న కిరాయి అందులో పదికోట్లుమాత్రం. ఇందుకు తోడు కొత్త నిర్మాణ పరిశ్రమలో కూడా విదేశీపెట్టుబడి ప్రవేశిస్తే ఎంత చిక్కుపడతామో చెప్పనక్కరలేదు. దీనికి సంబంధించినబిల్లు ఒకటి పార్లమెంటుముందుకువచ్చింది. సెలెక్టు కమిటీ స్టేజీలో ప్రతిపక్షాల వత్తిడి మూలంగా కొంతనిర్మాణ పరిశ్రమలో 25 శాతం కంటె ఎక్కువ విదేశీ పెట్టుబడి వుండరాదనే క్లాజును ప్రభుత్వం అంగీకరించింది. తిరిగి ఆ బిల్లు లోకసభముందుకు వచ్చే సరికి ప్రభుత్వం దానికి తిలోదకాలు వదిలే సవరణనుఆమోదించింది. ఆ పరిమితిని ప్రభుత్వం యిష్టంవచ్చినట్లు మార్చడానికి అవకాశం పొందింది.

విదేశపెట్టుబడుల విషయంలోనే ప్రజాస్వామికం? అదనపుపువ్వుపేరుతో అందరికీ వీరిపాలనేనే ప్రజాస్వామికం" అని వ్యాఖ్యానించారు, మన ప్రధాన మంత్రి పంతోవారు.

గతంలో ఒక సంస్థ నాటిన మోట చేను రంధల, పేల పెంకులను నాటుతున్నారు వైనా కైతులు. కలుపు మొక్కలను మాత్రం వీరి పారిపోస్తున్నారు. అన్ని మొక్కలూ రాణించుకు వస్తున్నాయి. అద్భుతమైన పంటలను అందిస్తున్నాయి. నిరుడు 19 కోట్ల టన్నుల పంటవైనాలో యీ దేశము 35 కోట్ల టన్నుల పంట పండింది. "పద్దెనిమిది కోట్ల పండింది." ప్రజాస్వామికమా రాణిస్తోంది.

కాని మన దేశపరిస్థితి వేరు. పాలకులలో, పరిపాలనాయంత్రంలో ఫలితాన్ని అనుభవించేవారిలో పంట మొక్కలకంటె కలుపు మొక్కలు జాస్తిఅయినాయి. మన ఆర్థిక విధానంలో మంచి పువ్వులను మించి పెరిగిన్నవి అడవిపువ్వులు.

— రవి.

తూరపు రాష్ట్ర కొలమానఆర్డినెన్సు

ఆంధ్ర గవర్నరుచే జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 26

ప్రామాణికమైన తూనాలు, కొలమానాలు, తప్పుడుబరువైన ఇతర అంశాలను అమలు జరిపేందుకు ఆంధ్ర గవర్నరు నేడొక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సును గజెట్‌లో ప్రకటించారు. అధికార ముద్రలు లేని తూనాపు రాళ్ళను, ఇతర కొలమానాలను వ్యాపారంలో ఉపయోగించరాదని ఈ ఆర్డినెన్సుద్వారా నిషేధించారు.

లైసెన్సుపొందని వ్యక్తులు తూనాపు రాళ్ళను, ఇతర కొలమానాలను అమ్మరాదనికూడా ఈ ఆర్డినెన్సు నిషేధిస్తున్నది. ఈ ఆర్డినెన్సులోని నిబంధనలను అమలు జరపటానికి ప్రత్యేకంగా కొందరు అధికారులను ప్రభుత్వం నియమిస్తుంది.

ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానా, కైదుశిక్షలు విధిస్తారు.

ఈ ఆర్డినెన్సు ఏ తేదీనుండి అమలులోకి వస్తుందో తర్వాత ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఇంకకుముందు అమలులోవున్న తూనాపురాళ్ళు, కొలమానాల చట్టాలస్థానే ఈ ఆర్డినెన్సు అమలులోకి వస్తుంది.

లాయిడ్ - మీనన్ సంభాషణలు

న్యూయార్క్, సెప్టెంబరు 25

సూర్యాపేటయారం కంలోని ప్రస్తుత ఉద్రిక్తతలనుతొలగించేందుకు విదేశాలలో తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ సందర్భంలోనే భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ ఈనెల బ్రిటిష్ విదేశాంగమంత్రితో విందారగించారు. ఆ విందులో ఉభయులూ సూర్యాపేటా పరిస్థితులను గురించి చర్చించారు.

ప్రస్తుతం వార్సాలో రాయబారుల స్థాయిలో సాగుతున్న సంప్రతింపులను, విదేశాంగమంత్రుల స్థాయికి కాకపోయినా కనీసం ఉపమంత్రుల స్థాయికయినా తీసుకుపోవడానికి కృష్ణమీనన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ విందు జరగడానికి ముందు సెర్విస్‌లాయిడ్ ఈనెలకూడా అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్‌తో సంభాషణలు జరిపారు.

ఈనెల రాత్రిగా కృష్ణమీనన్ డల్లెస్‌ని కలుసుకుంటారు.

ఈనెల బ్రాన్స సర్వసభ్య సమావేశంలో ప్రపంచ పరిస్థితులపై జరిగిన చర్చలలో పాల్గొంటూ సెర్విస్ లాయిడ్, వార్సా సంప్రతింపుల ఫలప్రదమయేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత తూర్పాసియా సమస్య బలప్రయోగంతో కాకుండా; శాంతియుతంగా యుద్ధవిరమణ ద్వారా పరిష్కారమయేలా మనాలనికూడా విజ్ఞప్తి చేశారు. కొమింటాంగ్ వారు చైనాచర్యలకుపూనుకోకూడదన్నారు.

కామన్వెల్తు ప్రతినిధులతో తన సంభాషణలో సెర్విస్‌లాయిడ్, అమెరికా, చైనా విదేశాంగమంత్రులు సమావేశం కావడం మంచిదనే ప్రసక్తికూడా తెచ్చినట్లు వదంతులున్నాయి. అయితే ఈ వదంతులను అధికారవర్గాలవారెవ్వరూ ధృవపరచడంలేదు.

జెనీవాలో డల్లెస్, చౌ ఎన్ లాయ్ సమావేశంగాని, డల్లెస్, చైనావిదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీల సమావేశంగాని ఏర్పాటు చేయడం మంచిదనే సూచనను శ్రీ కృష్ణమీనన్ తన సంభాషణలో చేస్తున్నట్లు అనుకొంటున్నారు.

బ్రిటిష్ పెట్టుబడిదారుల సంస్థ అయిన కలకత్తా ట్రామ్‌వే కంపెనీనుండి 2 లక్షల 80 వేలు కార్పొరేషన్ బాకా వేసింది.

వైద్యవసతుల విషయంలో ఆంధ్ర ప్రభుత్వం అశ్రద్ధ

1957-58 లో కేటాయించిన మొత్తాల్లో హెచ్చుభాగం మురిగిపోయిన వైనం

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, సెప్టెంబరు 25

ఆంధ్రలో వైద్య సౌకర్యాలు పెంపొందించేనిమిత్తం 1957-58 సంవత్సరంలో మ 113 లక్షల 81 వేలు కేటాయించగా, అందులో 48 లక్షల 78 వేలు మాత్రమే ఖర్చుచేయటం జరిగిందనికేడిక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పత్రాలను పరిశీలిస్తే తేలుతోంది. అంటే కేటాయించిన మొత్తంలో 34 శాతం మాత్రమే ఖర్చుచేశారన్నమాట.

ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదో ఈ అధికార పత్రాలను పరిశీలిస్తే బోధపడుతోంది.

ఆంధ్ర మెడికల్ కాలేజీలో అనాటమీ బ్లాకుకు కొత్తభవనాన్ని నిర్మించటం కోసమూ, అదనపు భవనాలు, రిక్రియేషన్ హాలు నిర్మాణానికి 2½ లక్షలు కేటాయించగా ఈ మొత్తములో దమ్మిడీకూడాఖర్చు పెట్టలేదు. ఆంధ్ర మెడికల్ కాలేజీలో 50 మంది విద్యార్థులు ఉన్నప్పుడు నిర్మించిన ఆ అనాటమీ థియేటరుకేవ్వడు వందమందివిద్యార్థులువున్నప్పటికీఉపయోగిస్తున్నారు. ఒకవైపున తగినంత డబ్బులేదని ప్రభుత్వం కోలపెడుతూనే, ఆదేసమయంలో సందర్భాలు అయిన డబ్బును ఎందుకుమనిదొరికించలేకపోతున్నారో అర్థం కావటంలేదు. వాస్తవానికి మెంటల్ హాస్పిటల్ సిబ్బందికి గృహవసతి ఏర్పాటు చేసేందుకు కేటాయించిన 8½ లక్షల మొత్తం ఖర్చుకాలేదు. ఈ డబ్బును వినియోగపర్చలేక పోవటానికి కారణమేమిటో తెలియదు.

క్షయరోగ నివారణ కేంద్రాల నిర్మాణానికి మొత్తం 11½ లక్షలు కేటాయించగా, అందులో లక్షా 19 వేలు ఖర్చుచేసి మూడు క్షయరోగ నివారణ కేంద్రాలను నిర్మించారు. దానితోనే పెట్టుకొన్న లక్ష్యం నెరవేర్చినట్లు చెప్పుతున్నారు. ఇది ఎలా సాధ్యమైందో తెలియదు. ఇంత పెద్ద మొత్తం పొదుపు చేయగలిగారా అని ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. వీరిలో ఏదోఎక్కడో పొరపాటు జరిగి వుండవచ్చునని అనుమానించవలసి వస్తుంది.

క్షయరోగనివారణకు లక్షా 15 వేలు కేటాయించగా, అందులో 45 వేలు మాత్రమే ఖర్చుచేశారు. గుంటూరు, విశాఖపట్నాలలో రెండు అంటువ్యాధుల ఆసుపత్రులను నిర్మించటానికి 1½ లక్ష కేటాయించగా, ఆ మొత్తంతా మురిగిపోయింది.

తెలంగాణా పరిస్థితి

వైద్య సౌకర్యాల విషయంలో తెలంగాణా పరిస్థితికూడా అధ్వాన్నంగానే వుంది. రేడియం ఇన్‌స్టిట్యూట్‌లో 65 మంచాలు ఏర్పాటుచేయటానికి నాలుగులక్షల కేటాయించగా, అందులో 1½ లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. అంచనాలకు, వాస్తవంగా ఖర్చుచేసే మొత్తానికి మధ్య ఇంత పెద్ద వ్యత్యాసం ఎందుకు వుంటున్నదో దురూహ్యం. కాన్సర్ వ్యాధి నివారణకు మన రాష్ట్రంలోగల ఏకైక ఆసుపత్రి ఇదే. ఈఒక్క ఆసుపత్రిలో కుంచాల సంఖ్యను పెంచటంలోకూడా ప్రభుత్వం ఇంత అశ్రద్ధను ప్రదర్శిస్తున్నది.

క్షయరోగ నివారణకు 5 లక్షలు కేటాయించగా 50 వేలు మాత్రమే ఖర్చు చేశారు అలాగే కుష్టురోగనివారణకు 8 లక్షల 88 వేలు కేటాయించగా అందులో పదివేలు మాత్రమే ఖర్చు చేశారు.

సెంట్రల్ రైల్వేలో మరి రెండు క్రాసింగ్ స్టేషన్లు

హైదరాబాద్, సెప్టెంబరు 23

సెంట్రల్ రైల్వేవారు తరంగపల్లి చిత్తలపల్లి స్టేషన్లకుమధ్య, కోళనూతరం-కుమాబూబాబాద్ స్టేషన్ల మధ్య రెండు క్రాసింగు స్టేషన్లను స్థాపించాలని నిశ్చయించారు.

మొదటి క్రాసింగ్ స్టేషన్ నిర్మాణానికి రు. 65,600 లు, రెండవ క్రాసింగు స్టేషన్ నిర్మాణానికి 59,500 లు ఖర్చు అగునని అంచనా వేశారు. (వి. వి.)

ఆంధ్రలో చేనేత సహకార సంస్థలు

రిజర్వు బ్యాంకు తాఖీదు

హైదరాబాద్, సెప్టెంబరు 26

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత సహకార సంస్థల ఆర్థిక పరిస్థితులు అసంతృప్తికరంగా వున్నందున వాటికి అప్పులు మంజూరుచేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశిస్తూ రిజర్వు బ్యాంకు అధ్యక్షుడు ఇండియా కొన్ని ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత సహకార సంస్థల ఆర్థిక పరిస్థితులను పరిశీలించటానికి లోగడ రిజర్వు బ్యాంకు ఒక ఉద్యోగిని ప్రత్యేకంగా నియమించింది. ఈ సహకారసంస్థలకు అదనంగా అప్పులు మంజూరు చేసేముందు వాటి ఆర్థికస్థితిగతులపై సమగ్రమైన దర్యాప్తు అవసరమని ఆయన తన నివేదికలో ఉదహరించారు.

నేత మిల్లులు

కేంద్ర చేనేత సహకార సంస్థలకు 7 లక్షలు కేటాయించి నేత మిల్లులను ఖరీదు చేయటం కొంతమంది కార్మికులకు ఆమోదకరంగా లేదని తెలుస్తోంది. ఈ మిల్లులుకొనటంకన్నా, వీటిలోనికి వెచ్చించిన ను 7లక్షలతో సహకార సంస్థలలో అమ్మకపోయి మూల్గుతున్న చేనేత వస్త్రాలనిల్వలను విక్రయించే ఏర్పాట్లుచేస్తే ఎంతో బాగుండేదని వారు అభిప్రాయపడుతున్నారు.

సహకార నిల్వలను గురించీ, మార్కెటింగ్ సౌకర్యాలను గురించీ సమీక్షించేందుకు కేంద్ర చేనేత సహకార సంస్థ సర్వసభ్య సమావేశం ఈనెల ఆఖరున సమావేశమౌతున్నది.

అమెరికా నుండి ఆహారధాన్యాల కొనుగోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

అమెరికానుండి 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలనుకొనడానికి భారత-అమెరికా ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య నేడు ఒప్పందం కుదిరింది.

ఈ ఆహారధాన్యాల విలువ 23 కోట్ల 80 లక్షల డాలర్లు ఉంటుంది.

నిల్వ వ్యయసాయదరఖాస్తుల ఒప్పందం ప్రకారం భారతదేశం రూపాయి వారితో 2 లక్షల 8 వేల టన్నుల గోధుమలు, లక్షటన్నుల తృణ ఆహారధాన్యాలు, 2 లక్షల టన్నుల మైలోను కొంటుంది.

ఓడల రవాణా ఛార్జీలో సగం-4 కోట్ల 87 లక్షల డాలర్లు కూడా అమెరికా అప్పుగా యిస్తుంది.

అమెరికా యిచ్చిన అవకాశాలను ఆధారంచేసుకొని భారత సరఫరా సంఘం తరుచుకాలపిన వ్యవసాయ సరకులను మార్కెట్‌లోనే కొనుగోలు చేస్తుంది ఆ సరకులను భారతదేశం పంపించి అక్కడ అమ్ముతారు. దీనివలనవచ్చిన రూపాయలలో 48% భారతదేశంలోనిఅభివృద్ధిప్రణాళికలకు అమెరికా అప్పుగాయిస్తుంది. తిరిగి ఈ అప్పును పాయలలోనే చెల్లించవచ్చు. ఈ సరకుల అమ్మకంద్వారా వచ్చిన డబ్బులో 15% గ్రాంటుగా అమెరికా యిచ్చేస్తుంది. మిగిలిన సొమ్మును తన అవసరాలకోసం అమెరికా భారతదేశంలోనే ఉంచుకుంటుంది.

ఈ ఒప్పందం అమలుజరిపే విషయాలపై మూడు సంవత్సరాలకొకసారి భారతదేశంలోను అమెరికాలోను పనివారిగా ఉభయదేశాల వారు సమిష్టి చర్చలు జరుపుతారు ఈ ఒప్పందం 15 రోజులలో అమలులోకి వస్తుంది.

డాక్టరు పి. కోటయ్య

విజయవాడ, సెప్టెంబరు 27

ఆంధ్రమెడికల్ కళాశాలలో క్షయరోగశాస్త్ర అధ్యాపకుడు, విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలో "చెస్ట్ క్లినిక్" వైద్యాధికారియైన డాక్టరు పి. కోటయ్య ఎమ్. డి., ఎ. డి. డి. మొన్న మంగళవారం అమెరికాకు బయలుదేరారు. ఈయన అమెరికాలో ఉన్నర విద్య నభ్యసిస్తారు.

"కేరళ"

హెచ్. వి. మాలవీయ గ్రంథం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

అఖిల భారత కాంగ్రెసు సంఘ అధికార పత్రిక "ఆర్థిక సమీక్ష" మాజీ సంపాదకులు శ్రీ హర్దేవ్ మాలవీయ రచించిన "కేరళ" అన్న గ్రంథాన్ని పబ్లిక్ పబ్లిషింగ్ హౌస్ వారు త్వరలో ప్రచురించబోతున్నారు. ఇది 200 పేజీల గ్రంథం.

ఈ గ్రంథంలోనిముఖ్యమైనఅధ్యాయాలు ఇవి: "కాంగ్రెసు దుర్గంలో గండి" "కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యావిధానంలో ధర్మరక్షణ రాహిత్యం - తెరవెనుక" "గాథ", "కార్మిక విధానం - విజయాలు", "భూ సంస్కరణలు", "భారతదేశంలో ఆర్థికాభివృద్ధి లోపాలు అవలంబిస్తున్న పద్ధతులు", "అంతర్యుద్ధమా? సమాధానమా?", "కమ్యూనిస్టు పరిపాలన: చేరికలు".

శ్రీ హర్దేవ్ మాలవీయ కేరళలో అనేక నెలలపాటు గడిపిన విశ్రమిత ఈ గ్రంథం రచించారు.

అధికారుల "నిష్పక్షపాతం"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

"మన దేశంలోని పరిపాలనా యంత్రం ఒక విషయంలో మాత్రం వివిధ రాజకీయపార్టీలకుధ్య నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నది. ప్రణాళికను అమలుపరచడంలో సహకారం చేయడంకోసం జిల్లా, తాలూకా స్థాయిలలోసహకారం అడుగుతున్న సభ్యులకు, వారే పార్టీకి చెందిన వారైనప్పటికీ, అధికారులుసహకారం చేస్తున్నారు" అని ప్రణాళికామంత్రి శ్రీ నందా నేడు రాజ్యసభలో తెలిపారు.

ప్రణాళికపై చర్చ జరిగిన సందర్భంలో నిన్న ప్రతిపక్షాలకి చెందిన సభ్యులు కొందరు తమజిల్లాలో ప్రాజెక్టులను గురించి సమాచారం యివ్వడానికి జిల్లా మేజిస్ట్రేట్ నిరాకరించారని ఫిర్యాదు చేశారు. తాను ప్రతిపక్ష సభ్యులైనందుకే నిరాకరించడం జరిగిందని చెప్పారు.

శ్రీ నందా ఈ విషయమై నేడు ప్రస్తావించి స్థానికంగా అధికారులు వ్యవహరించుతున్న పద్ధతిని గురించి కమ్యూనిటీ ప్రాజెక్టులశాఖా మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. ఫలానివోట ఫలానివిధంగా జరిగినట్లు ఖచ్చితమైన ఫిర్యాదు వచ్చినపక్షంలో తాను తగిన చర్యలను తీసుకొనగలనని కమ్యూనిటీ ప్రాజెక్టుల మంత్రి తనకు హామీ యిచ్చినట్లు శ్రీ నందా తెలిపారు. జిల్లా స్థాయి సలహా మొత్తం కమిటీలలో పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా పార్లమెంటు సభ్యులందరినీ నియమించడం జరుగుతుందనీ, ఈ విషయంలో ఎలాంటి వివక్ష చూపెట్టబడదనీ శ్రీ నందా చెప్పారు.

"తీవ్రమైన ఫిర్యాదులు యిటు ప్రభుత్వపక్ష సభ్యులనుండికూడా కూడా వచ్చాయి. అధికారులు ఈ విషయంలోమాత్రం నిష్పక్షపాతంగా వున్నారు" అని శ్రీ నందా అన్నారు.

బందరు తాలూకాలో రైస్‌మిల్లుల మూసివేత

బందరు, సెప్టెంబరు 26

ప్రభుత్వాధికారుల ధాన్యసేకరణ పద్ధతికి నిరసనగా నిన్నటినుండి బందరులోను బందరు తాలూకాలోను గల రైస్‌మిల్లులు సన్నంటివీ మూసివేశారు. ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ సంఘంవారు చెప్పిన 19 వ తేదీన విజయవాడలో సమావేశమై చేసిన నిర్ణయం మేరకు పని చర్య జైకొట్టారు.

'రిజైంచిమెంట్ నోటీసు రద్దుచేయాలి'

ఐ. యల్. టి. డి. కార్మిక సంఘ తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 28

కాకినాడ డిపోలోని 9 మంది పనివారిపై కంపెనీవారు జారీచేసిన రిజైంచిమెంటు నోటీసు అక్రమమనీ, వారి విషయమై కంపెనీవారు పునఃపరిశీలన చేయాలనీ కేడిక్కడ సమావేశమైన ఐ. యల్. టి. డి. కార్మిక సంఘ కార్యవర్గం తీర్మానించింది.

కంపెనీ డిపోల్లో ఏర్పడేఖాళీలను వెంటనే భర్తీచేయాలని సమావేశం కంపెనీవారిని కోరుతూ మరొక తీర్మానం చేసింది.

మాంట్రియల్ సమావేశం సమాప్తి

మాంట్రియల్, సెప్టెంబరు 26

గత రెండు వారాలుగా కెనడాలోని మాంట్రియల్‌లో జరుగుతున్న కామన్వెల్తు దేశాల వాణిజ్య, ఆర్థిక సమావేశం ఈనెల ఉదయంతో ముగిసింది. తుదిప్రకటన వెలువడింది.

ప్రపంచ బ్యాంకుకీ, అంతర్జాతీయ ద్రవ్యనిధికీ చెందిన మూలధనాన్ని పెంచాలని ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదనను ఈ ప్రకటనలో అభినందించారు. ప్రకటనలో ఇంకా ఈ దిగువ అంశాలున్నాయి:

రగిన పరిస్థితులు తీవ్రతరమవుతేనే ప్రపంచం స్వేచ్ఛగా మార్చాలనే అవకాశాలు కలగాలి ఈ విషయమై నిర్ణయం బ్రిటన్ చేస్తుంది. వర్తకం విషయంలో వివక్షత క్రమక్రమంగా అంతరించాలి.

వాణిజ్యం సరకుల ధరలపరులను గురించి పరిశీలన జరిపేందుకు నిర్ణయం జరిగింది. నీరం, తుక్కునాగం విషయంలో అంతర్జాతీయ వర్తకంగురించి వెంటనే ఒక పరిశీలన సంఘాన్ని ఏర్పరచడానికి నిర్ణయించారు.

కామన్వెల్తు దేశాల మొత్తం వైశ్యాలు ఒకకోటి ఇరవైలక్షల చదరపు మైళ్ళు. మొత్తం జనాభా 666 కోట్లు ఇలువంటి కామన్వెల్తు ప్రపంచం అంతటా శ్రేయోభివృద్ధులు త్వరితగతిగా సాగాలని వాంఛిస్తోంది ఈ అభివృద్ధి కామన్వెల్తు ప్రయోజనాలకి అవసరం.

ప్రపంచ మార్కెట్టులో కమ్యూనిస్టుదేశాల రాకలు ఎక్కువ కావడం పొడగొంటున్నందువల్ల ఏర్పడిన పరిస్థితులను గురించి ప్రతినిధిగ్రూపులు ఒకరి అభిప్రాయాలు నొకరు తెలుపుకొన్నారు.

వచ్చే నెలలో ప్రపంచ బ్యాంకు సమావేశం ఢిల్లీలో జరిగిన తరువాత "కామన్వెల్తు దేశాల అభివృద్ధి బ్యాంకు" నొకదానిని ఏర్పరచడం గురించి తిరిగి సమావేశాలు జరిపేందుకు నిర్ణయం జరిగింది

కాలానికి తగిన న్యాయమూర్తులు కావాలి

లోక్‌సభలో పలువురిసూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

హైకోర్టు న్యాయమూర్తుల నియమకపరిస్థితులు సవరించడానికి ప్రభుత్వంపెట్టిన బిల్లుపై నేడు లోక్‌సభలో చర్చ జరిగింది.

ఇదివరకున్న "బి"తరగతి రాష్ట్రాల్లోని హైకోర్టు న్యాయమూర్తులకు పెంపుడు, పింఛన్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

శ్రీ వాసుదేవ్ నాయర్ (కమ్యూనిస్టు - కేరళ) మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో గణనీయమైన స్థానమున్నవారినే హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించవలసిన ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. భూసంస్కరణ శాసనాలనూ, సాంఘికంగా మార్పులు తెచ్చే యితర శాసనాలను రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసిన న్యాయమూర్తులు కలవన్నారు పాలనయంత్రానికి సంబంధించి మనప్రభుత్వం కలవారిని జడ్జీలుగా నియమించరాదని ఆయన గట్టిగాకోరారు.

శ్రీ పట్టాభిరామారావు పిళ్ళై మాట్లాడుతూ బిల్లులలను జడ్జీల పీయారాటీ పెంచుతున్నదన్నారు.

చర్చ ముగియకుండా సభ వాయిదాపడింది.

భారతీయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్

త్వరలో ఏర్పరచనున్నట్లు కేంద్రసహకార శాఖామంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ లోక్సభలో తెలియజేశారు.

ఆదివారం 28-9-58
శకమాన అశ్వయుజం 6-1880
విశ్వావసునామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
బహుళ పాడ్యమి తె. 3-24
ఉత్తరాభాద్ర ను. 1-52

మ్యూనిక్ రోజులు గతించాయి

సామ్రాజ్యవాదులను సంతృప్తిపరచేందుకు స్వాతంత్ర్యాన్ని బలిచేసిన విషాద ఘట్టమే మ్యూనిక్

మ్యూనిక్. ఈనాటి యువజనులకు చాలా మందికి దీని అర్థం తెలియదు. కాని 20 ఏండ్లక్రితం జర్మన్ పట్టణమైన మ్యూనిక్‌లో జరిగిన ఒక సంఘటన కోట్లకొలది ప్రజలపై విషాదఛాయలు వ్యాపింపచేసింది. ప్రతి దేశంలోని స్వాతంత్ర్యప్రియులైన స్త్రీపురుషుల హృదయాలలో అది భయం, దిగులు, ఆగ్రహాలను రేకెత్తించింది

1938 సెప్టెంబరు 29 వ తేదీ సన్నాహాలు అపారంగా చేస్తున్నా, చరిత్రలో అత్యధిక నష్టానికి ఆలోచనా మ్యూనిక్ నగరంలో సాటిలేని మహా ఘోరకృత్యం జరుగుతుంది. ఎవరూ నమ్మి, సహకరించాలని ఆశించారో వారి జకోస్లావేకియా వీరప్రజలను వెన్నుపోటు పొడిచి, హిట్లర్ జర్మనీకి రాళ్ళ దిష్టాన్ని అప్పగించారు. ఈ ఘోరదురంతానికి మూల కారకులైన బ్రిటిష్ ప్రధాని నెవిల్ ఛాంబర్లయిన్ ఈ ఘటన తర్వాత సిగ్గుతో తల దించుకోవడానికి బదులుగా, తాను గొప్ప పనిచేసినట్లు, శాంతి సాధించానని, ఇంగ్లండు వచ్చిన పిదప ప్రకటించాడు

ఈ అవమానం శాంతిని నెలకొల్పలేదు - అని బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ఆనాడు ప్రకటించింది. మ్యూనిక్ శాంతిని తీసుకొనిరాలేదు-అని ప్రతి దేశంలోని కమ్యూనిస్టుపార్టీ, అభిమానజాతీయ కమ్యూనిస్టు పార్టీ సరిపోల్చాయి. పైగా అది క్రూరమైన, వినాశకరమైన, యుద్ధానికి ప్రాతిపదిక చేసింది. మ్యూనిక్ మూలంగా ఫాసిజం బాగా బలపడి అంతకు పూర్వం కన్నా అత్యంత భయంతో సాగించగల యుద్ధానికి, మానవజాతికి అపార నష్టకష్టాలు కల్గించే యుద్ధానికి, ప్రాతిపదిక చేసింది మ్యూనిక్.

అక్షరాలా నిజమైన స్టాలిన్ జోస్యం

ఈ హెచ్చరికను కొద్దిమంది మాత్రమే గుర్తించారు. కాని కొన్ని నెలలు గడిచేటప్పటికి, కమ్యూనిస్టులు చెప్పిన దెబ్బతినిజమైనా ప్రతి వారూ గుర్తించ సాగారు. దురాక్రమణ సర్వస్వం ఒకదానితర్వాత ఒకటి కొనసాగాయి

1939 సెప్టెంబరు 1 న - మ్యూనిక్ ఒడంబడిక జరిగిన 11 నెలలకు - రెండో ప్రపంచయుద్ధం ప్రారంభమయింది. జకోస్లావేకియాను హిట్లరు పశ్చిమంగా పెట్టి సమర్పించిన సందర్భంలో బ్రిటన్ ఫ్రాన్సులు హిట్లరుతో బేరం చేసినది ఈ యుద్ధం కోసంకాదు.

"జోస్యం కల్గించుకోరాదు" (డాన్ ఇంటర్‌ప్రిటేషన్) అనే శీర్షికతో - అక్షరాలా దురాక్రమణదారులముందు మోకరిల్లు విధానం - మంచూరియాపై జపాను దాడిచేసిన రోజుల నుండి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు అనుసరించుతున్న విధానమే. దీనిపై వ్యాఖ్యానించుతూ, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 18 వ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో జె. వి. స్టాలిన్ ఇలా అన్నారు:

"సోవియట్ యూనియన్‌పై యుద్ధం ప్రకటించడానికై జకోస్లావేకియాలోని కొన్ని జిల్లాలను జర్మనీకి అప్పగించారని కొందరు భావించవచ్చు.....

"'జోస్యం కల్గించుకోరాదు' అనే విధానంపై నీతులు కరపడం - దేశద్రోహం, నమ్మకద్రోహం చేసారనే మొదలైనవి అవడం-ఇపుడు జరుగనిదాడు. మానవ నైతిక సూత్రాన్ని గుర్తించని వాళ్ళకు నీతులు బోధించడం అమాయకత్వం అవుతుంది...

'జోస్యం కల్గించుకోరాదు' అనే విధానాన్ని బలపరచేవారు పాగించిన ఈ ప్రమాదకరమైన పెద్ద రాజకీయ జూదం, వారికి తీవ్రనష్టం చేయకపోతే అంతం కలిగిస్తుంది" (1939 మార్చి 10)

సోవియట్‌పై దాడిచేసేటానికలలు గనేజర్మనీని "పిచ్చివాళ్ళ"నుకూడా స్టాలిన్ హెచ్చరించాడు. "వారిని అర్థంచేసుకోవడానికితగినన్ని సంకేతాలు సోవియట్‌లో సిద్ధంగా ఉన్నాయి" అని అన్నాడు.

జోస్యంలా ఉన్న ఈ మాటలన్నీ అక్షరాలా నిజమని తర్వాత రుజువయ్యాయి

మ్యూనిక్ ఒడంబడిక తప్పనిసరికాదు

మ్యూనిక్ ఒడంబడిక తప్పనిసరి ఏమీకాదు దానిని తప్పించడానికి అవకాశాలున్నాయి. హిట్లర్ యుద్ధ పట్టుదల తీవ్ర ఆగ్రహాన్ని తెలియజేస్తున్నాడు."

ఛాంబర్లయిన్, దలదీర్‌లను నిరాశ పరచాలతో ఖండించుతూ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇలా వ్రాశారు:

"బ్రిటన్, ఫ్రాంచి ప్రభుత్వాలు జకోస్లావేకియాను ద్రోహం చేసి, దానిని నాజీలకోరికకు అప్పగించాయి... బహుశా ఆత్మహత్య చేసుకోవాలంటే, బ్రిటన్ ఫ్రాన్సు స్నేహాన్ని, రక్షణను కోరడం ఒక్కటే తన్నని మార్గం అని అంటున్నారు. ఈ ప్రభుత్వాలు అబద్ధాడటానికీ, ద్రోహం చేయడానికీ వెనుకంజ వేయవు..."

నూతన సదర

మ్యూనిక్ సమయంలో అత్యంత విషాదకరమైన సంగతి మితిమీరి చేసి, మానవజాతిలో రేకెత్తిన ఆగ్రహభావాలు, ఆవరణలోకి రాలేదు; తగు కార్యాచరణగా రూపొందలేదు వాటిమీదనుండి, "ప్రజాతంత్ర" దేశాలలోని వారి స్నేహితుల సహాయంతో, ఒక చిన్న దేశాన్ని హత్యచేస్తుంటే ప్రపంచం నిస్సహాయంగా చూస్తూ కూచుంది. ప్రపంచంలోని ఆరింట అయిదవవంతు భాగంలో ప్రజల భవిష్యత్తు నిర్ణయించేవారు సామ్రాజ్యవాదులుగానే ఆసాదే ఉన్నారు. అంతేకు నిర్ణయం చేసే అధికారం వారి చేతిలో వున్నట్లే కనబడింది.

ఆరోజులిపుడు గతించాయి; గుర్తించ వీలులేనంతగా ప్రపంచం మారిపోయింది.

● మానవజాతిలో మూడవవంతు, పెట్టుబడిదారీ విధాన శృంఖలాలను తెంచుకొని స్వతంత్రమైంది.

చైనా ప్రజా రిపబ్లిక్ ప్రపంచ అగ్రరాజ్యాలలో జాబితాయింది సోషలిస్టు పక్షం యూరప్, ఆసియాలలో విశాల ప్రాంతాలలో విజయవంతంగా ఎగుతోంది. సోషలిస్టు ప్రపంచం తనను తాను రక్షించుకొనే శక్తికల్గి యుండటమేగాక, దురాక్రమణ ప్రమాదం వచ్చినపుడు శాంతిని కాపాడుకుని అడ్డగించగల నిర్ణయాత్మక శక్తికూడా కల్గివుంది.

● ఆసియా - ఆఫ్రికా దేశాల 70 కోట్ల ప్రజలు, వలస పాలనత్వ శృంఖలాలను తెంచుకొన్నారు మ్యూనిక్ దినాలలో భారతదేశం తన అస్తిత్వమిని మాత్రం తెలియజేసింది కాని ఈనాడు ప్రపంచ శాంతికి అది ఒక గొప్పశక్తిగా తయారైంది. ఒకదేశం తర్వాత మరొక దేశంలో జాతీయత పుంజుకొన్న అరబ్బు జాతీయత విజయంపొందింది.

● సోషలిస్టు ప్రపంచ దేశాలలో, ఆసియా - ఆఫ్రికా దేశాల జాతీయ స్వాతంత్ర్య శక్తులకూ మధ్య సన్నిహిత స్నేహ సంబంధాలేర్పడ్డాయి. శాంతి జాతీయ స్వాతంత్ర్యాల సంరక్షణకు వారు దృఢంగా నిలబడుతున్నారు.

● పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికవర్గమూ, ప్రజాతంత్ర ఉద్యమాలూ, ఇరువర కెన్నడూ ఎరుగనంత బలాన్ని సంపాదించాయి. అనేక దేశాలలో ప్రజాబహుళ్యం సభ్యులుగాగల కమ్యూనిస్టుపార్టీలు, హిట్లర్ వారసత్వాన్ని బుచ్చుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా, వారితో సహకరించే శక్తులకు వ్యతిరేకంగా, ప్రజా ఉద్యమాన్ని నడిపుతున్నాయి.

● ప్రపంచ శాంతి ఉద్యమం ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ వీర్యవంతమై, ముందడుగేసి, బలాత్మకమైన శక్తిగా రూపొందింది.

దురాక్రమణదారుల అపజయాలు

దీనివలనకల్గిన మార్పులను సరిగా గుర్తించలేని వారున్నారు కొంతమంది ఉన్నారు. ఇప్పటికీ ప్రధానంగా పరిస్థితి అలాగేఉందని వాదించేవారు కొందరున్నారు. ఫాసిజాన్ని ఓడించడంవల్ల యుద్ధప్రమాదం అంతరించుతుందనే ఆశ భ్రమ అని రుజువు కాలేదా? ఇరవై ఏండ్లనాటిదృశ్యమే నేడుకూడా మనం చూడటం లేదా? ఒక సంక్షోభం తర్వాత మరో సంక్షోభం తలయెత్తడంలేదా? మానవజాతి మరోసారి సర్వనాశనానికి గురి అయ్యేప్రమాద పరిస్థితిలో దా? - అని వారు ప్రశ్నించుతున్నారు.

అలాంటి అవకాశాలు, వైకల్యంగా కన్పిస్తున్నప్పటికీ, తప్పు అవకాశాలు. విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి వైచిత్రి రూపు వీర్చవలసిన అవసరాన ఉంది.

సామ్రాజ్యవాదం ఉన్నంతవరకు యుద్ధ ప్రమాదం ఉండనే ఉంటుంది అనే విషయంలో సందేహం వలదే ఇపుడు కూడా నిజమే. పెట్టుబడిదారీ స్వభావం విప్లవకర స్వభావం సామ్రాజ్యవాదానికి ఇపుడూ బలమైనదిగానే వుంది దాని కుట్రలు, ఇతర దేశాలను బానిసత్వంలో ఉంచడానికీ, తన ఆధిపత్యాన్ని విస్తరింపచేసుకోడానికీ, ఉద్రిక్తతను సృష్టించి యుద్ధ సంక్షోభాలను రగిలించడానికీ, అది చేసే ప్రయత్నాలూ, కుతంత్రాలతోనే వుంటాయి

కాని గతానికీ, ప్రస్తుతకాలానికీ వున్న పెద్ద ప్రముఖమైన భేదం ఒకటి వుంది. దురాక్రమణదారులిపుడు పదే పదే అపజయాలు పొందారు హిట్లరు ముసోలినీలు పొందినట్లుగా విజయాలను పొందలేకపోయారు. ఇటీవలి కాలంలో ఏర్పడినసంక్షోభాలు,దురాక్రమణదార్లకు తిలాగ్గడంతల్లపరిష్కరింపబడలేదు; దురాక్రమణదారులకు వ్యతిరేకంగా దృఢనిశ్చయాన్ని ప్రకటించడంవల్లనే ఈ సంక్షోభాలు పరిష్కారమయ్యాయి. సిద్ధాంతాలను బూడిదలో కల్పడం ద్వారా శాంతిని కొనలేరు శాంతి అంటే "దాస్యశక్తుల విజయం" కాలేదు.

ఇందుకు అనేక ఉదాహరణలున్నాయి.

కొరియా - వియత్‌నామ్-రుజిప్ట్

● 1950 లో అమెరికా సేనలు కొరియా అంతటినీ దాదాక్రాంతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో చైనా సరిహద్దులవరకు దాదాపు చెల్లినపుడు యుద్ధం తప్పదని అనిపించింది అపుడు సామ్రాజ్యవాదులను సంతృప్తిపరచడంవల్లగాక, వారిని వెనక్కితరమడంవల్ల యుద్ధం నివారింపబడింది.

● డిక్‌బీన్‌ఫూ వద్ద ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు ఘోర పరాజయాన్ని కల్గించిన వియత్‌నామ్ సైన్యాలపై "పెద్దపెట్టున దండయాత్ర" చేస్తానని అమెరికా బెదరించినపుడు, 1954 లో యుద్ధం తప్పదనిపించింది కాని ఈ సంక్షోభం లాంగుబాటు వల్లనూ, వియత్‌నామ్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను సమర్థించడం ద్వారా తప్పింపబడింది

● బ్రిటన్ ఫ్రాన్సులు ఈజిప్టుపై దాడిచేసినపుడు 1956 నవంబరులో, శాంతి మహాప్రమాదం సంభవించింది. ఈ పరిస్థితి, 18 ఏళ్ళకు పూర్వం పరిస్థితితో పోలి వరకు పోవచ్చు. శక్తివంతమైన శత్రువులతో దురాక్రమణకు ఒకచిన్న దేశం గురికాబడుతూంది. "బీనెస్ పోవాలి" అని హిట్లర్ తన కాలంలో గర్జించాడు. "నార్తో రాయబారులు పనికి రావు" అని ఈడెన్, మోలేలు ఇపుడు అన్నారు బిసెన్‌హోవర్ ప్రభుత్వం ఈజిప్ట్ పట్ల కపట సానుభూతి ప్రకటించుతూ, "కండు పక్షాలూ" కొంత నిగ్రహంచూపాలని సలహాలిస్తూ; ఛాంబర్లేన్, దలదీర్‌లు గతంలో వహించిన పాత్రను తాను వహించడానికి సన్నద్ధమౌతున్నది. బీనెస్ వాయుత్వాన జకోస్లావేకియా లాగిపోయినట్లు ఈజిప్ట్ లాగిపోలేదు. అది శౌర్యవంతంగా ప్రతిఘటించి ప్రపంచమంతటా గౌరవాన్నిపొందింది. ఈజిప్ట్‌కు అండగా ప్రపంచ ప్రజాభిప్రాయం విస్ఫురించింది.

కాని దురాక్రమణదారులు దీని నేమీ భరతకుచేయలేదు. ఈజిప్ట్‌ను ఆక్రమించాలనే పథకాలను ఆచరణలోపెట్టారు. ఈజిప్ట్ ఓడిపోయిందనే వాదాలూ దాగివుంచారు.

బ్రిటన్ - ఫ్రాంచి దురాక్రమణను ఖండించుతూ తీవ్రమైన ఆవేదనతో శ్రీ రాజగోపాలాచారి ఇదేభయాన్ని వెలిబుచ్చారు.

"అణుయుద్ధ భయం న్యాయాన్ని స్తంభింపచేసింది. ఇటువంటి సహాయం సుదూరం కాకుండా బలహీనులను దోపిడిచేయడానికి అది ఉపయోగపడింది. బ్రిటన్ ఫ్రాన్సుల యుద్ధనౌకలకు, బాంబర్లకు వ్యతిరేకంగా ఈజిప్ట్ తన శక్తికొలదీ ఒంటరిగా సంరక్షించుకొనవలసి వస్తుంది." (నవంబర్ 1, 1956)

మరొక మ్యూనిక్ తప్పదనిపించింది. ఈజిప్ట్, మానవజాతి క్లిష్టదశలో వున్నాయి. ఈ సమయంలో సోవియట్ సంగ్రహం దాదాపు పోయిన పని మ్యూనిక్‌లో ఏమి జరుగుతుందో ఊహించి దాలను సోవియట్ హెచ్చరించింది.

"దురాక్రమణ ఆపకపోతే యుద్ధాన్ని, తద్వారా ప్రపంచంలో అంతరాలను నెలకొల్పడానికి మీరు కృషి నిర్వర్తించవలసి వస్తుంది" అని బ్రిటన్, ఫ్రాన్సులకు సోవియట్ హెచ్చరించింది

"ఆ దేశాలు జ్ఞానంతో మెలగి తగిన జాగ్రత్తలకు వస్తాయని" కూడా తాము ఆశిస్తున్నాని ఆ సందేశంలో సోవియట్ తెలియజేసింది. (నవంబర్ 5) ఆ దేశాలు అలాగే జాగ్రత్త సుపయోగించాయి. యుద్ధ చర్యలు విరమింపబడ్డాయి శాంతి రక్షించబడింది.

నూతన సంక్షేభ

వియత్‌నామ్ సమయంలో కూడా ఇదే కథ పునరావృతమైంది. ఇరాక్ సంక్షోభం ఇంకా మన మనస్సులలో మెదలుతూనేవుంది దానివిషయంలో కూడా ఇదేస్వభావాలు కన్పించాయి. ఈ రెండు సందర్భాలలోను సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దృఢనిశ్చయ వైఖరిని అవలంబించడం వల్లనే, సోవియట్ యూనియన్ నాయకత్వాన సోషలిస్టు ప్రపంచం నిర్ణయాత్మక పాత్ర వహించడంవల్లనే, ఈ సంక్షోభం తప్పిపోయింది.

ఈనాడు మళ్ళా ఒక కొత్త సంక్షోభం తలయెత్తుతూంది. జంగ్ - వై - షేక్ ముసా చట్టవిరుద్ధంగా చైనా కోస్తాదీవులను ఆక్రమించి, చైనా ముఖ్య భూభాగంపై దాడికి వాటిని పీఠంగా ఉపయోగించుకొంటున్నందున, ఈ ప్రాంతంలో అమెరికా కిచ్చుగొట్టే చర్యలకు పూనుకొన్నందువలనా, ఈ సంక్షోభం హెచ్చుతోంది. రెండు దేశాలకూ మధ్య విభేదాంశాలుగా ఉన్నవాటిని గురించి అమెరికాతో సంప్రతింపులు కొనసాగించడానికి చైనా సంసిద్ధతను తెలియజేసింది. తైవాన్, పెంఘూ, కోస్తా దీవులను విముక్తం చేయడానికి చైనా ప్రజాప్రభుత్వం కృతనిశ్చయమై వుందని అది పునరుద్ఘాటించింది. ఆవిషయంలో రాజీ అనేది ఉండదు, ఉండబోదు.

చైనా ప్రభుత్వమూ, ప్రజలూ అవలంబించే విధానాన్ని శాంతి కాముకులంతా సపోర్టు చేస్తారు.

శాంతి కొనుక్కోనే వస్తువుకాదు. శాంతిని సంరక్షించుకోవలసిందే. శాంతికై పోరాడవలసి వుంటుంది. హేతువాదవాణినినకు దురాక్రమణ దారులు విలపోయినట్లయితే, యుద్ధ ప్రమాదాన్ని వైకి ఎదుర్కోవలసి వస్తుంది. జాతీయ స్వాతంత్ర్యాన్నీ, శాంతినీ సంరక్షించుకోనే యుద్ధం చేయవలసి వుంటుంది. మ్యూనిక్ నేర్పిన చరిత్రాత్మక గుణపాఠం అలాంటిది ఆ గుణపాఠాన్ని మానవజాతి నేర్చుకొంది. అందుచే ప్రతి సంక్షోభంలోను సోవియట్ యూనియన్, చైనాలు తీసుకొన్న చర్యలను సమర్థించాలి, శాంతికాముక ప్రజలంతా హర్షించాలి.

కాని పోరాటం అయిపోలేదు సంక్షోభంతర్వాత సంక్షోభంవస్తూనే వుంటాయి వాటిని ప్రశాంతంగా, నిశ్చితశక్తితో, ధైర్యంతో శాంతి కాముక ప్రజలంతా ఎదుర్కొని పరిష్కరించుకోవాలి. శాంతిని కాపాడడానికి కాయకల్పలు కృషిచేసినప్పటికీ, ఇంకా సామ్రాజ్యవాదులు మరో యుద్ధంలోకి ప్రపంచాన్ని నెట్టినట్లయితే, జారుతరు మరణశాసనాన్ని తామే లిఖించుకొన్నవారు అవుతారు.

మ్యూనిక్ దశ గతించిపోయింది. మానవజాతి ఉదయించింది. జాతీయ విముక్తి దళ, శాంతి శక్తుల వ్యూహాత్మకచరణ దళ, స్వాతంత్ర్యం, ప్రజాతంత్రం, సోషలిజాల ఆశయ సిద్ధికై సాగించిన పోరాటాలలో ప్రజా విజయాల దళ, ఆరంభమయింది.

రోజులు గడుస్తున్న అంతర్ కళాశాల యువజనోత్సవాలు ముగిశాయి.

డీలక్స్ ఫిలిమ్స్‌వారి 'లాజ్‌వంతి' హిందీ చిత్రంలో బలరాజ్ సహానీ

వితరణ

ప్రపంచ యుద్ధానికి దారితీసిన మ్యూనిక్ ఉదంతం

1938 సెప్టెంబరు 29 వ తేదీన ఇరవై ఏళ్ళ కితం, ప్రపంచ వార్తాపత్రికలన్నీ బవేరియన్ రాజధాని మ్యూనిక్ పేరును ప్రముఖంగా ప్రకటించాయి. ప్రపంచాన్ని జయించటానికి ఫాసిస్టులు చేసిన జాగ్రత్త ప్రయత్నానికీ, ఆరంభపులకూ తిలకాంగ్ విధానానికి మూలకేంద్రంగా మ్యూనిక్ పేరు అనాడు చరిత్రలో చెక్కింది.

ఆరోజున ఛాంబర్లేన్, దలాదీర్-యీ యిద్దరు పాశ్చాత్య ప్రధాన మంత్రులూ, జకోస్లావేకియా భవిష్యత్తునే కాక యావత్ మానవజాతి భవిష్యత్తునూ కూడా నిర్ణయించారు హిట్లర్ ముసోలినీ నియంతలను కలుసుకున్నారు. సమిష్టిభద్రత అవసరమని వాదించే సోవియట్ దేశం మినహాయింపబడింది. అత్యాయానికి గురియైన జకోస్లావేకియా ప్రజలకు కూడా ప్రాతినిధ్యం యివ్వలేదు.

ముందుగానే దెబ్బతిన్నది జకోస్లావేకియా. అయితే మ్యూనిక్ యొక్క వాస్తవమైన ప్రాముఖ్యం చాల విస్తృతమైనది. యావత్ ప్రపంచ శాంతికామక ప్రజలపై దాడిచేయడానికీ, యుద్ధానికీ మార్గం - అది కల్పించింది

నిజమే, యీమార్గంలో మ్యూనిక్ తొలిసోపానంకాదు. దూరప్రాచ్యంలో చైనామీద, ఆఫ్రికాలో ఇథియోపియామీద దురాక్రమణం జరిగాయి. యూరప్‌లో 1938 మార్చిలో స్పెయిన్‌లో ఫాసిస్టు తోడ్పాటు, ఆస్ట్రియా ఆక్రమణ జరిగాయి అక్రమరాజ్యాల సాయపులు పీటివంతగా పట్టించుకోలేదు; కాని యీఘటనలవల్ల గుణపాఠం నేర్చుకున్న ప్రజలు, జకోస్లావేకియాపై మ్యూనిక్ తుంటున్న శాంతి మబ్బులకు తీవ్రంగా ఆందోళన చెందారు.

మ్యూనిక్ వ్యవహారానికి చాల ముందే జకోస్లావేకియాకు ద్రోహం జరిగిందని యుద్ధానంతరం స్పష్టంగా వెల్లడయింది ఆస్ట్రియా ఆక్రమణ నుండే మ్యూనిక్‌వరకూ జరిగిన ఘటనలన్నీ ఫాసిస్టులకు తలవొగ్గేందుకు తగు వాతావరణం సృష్టించడానికే ఉద్దేశించబడ్డాయి.

1938 మేలో జకోస్లావాక్ సరిహద్దువైపు తన సేనలను కేంద్రీకరించిన హిట్లర్ సంఘటిత జకోస్లావాక్ సైన్యాన్ని ప్రతికూల ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని చూసి వెనుకంజ వేయవలసి వచ్చింది అనికి తురికొంత ఉన్నాడు, రాజకీయ మంత్రాల సహాయం అవసరమైంది.

14వ తేదీ ఆస్ట్రేలో లార్డ్ రుమ్సిమన్‌ను జకోస్లావాకియాకు పంపారు. అధికారయుతంగా జకోస్లావాకియాలో జర్మన్ల స్థితిగతులను తెలుసుకోవానికి అతను వచ్చినా, నిజానికి, రహస్య సమాచార సేకరణ కోసమే వచ్చాడు.

సెప్టెంబరులో పరిణామాలు తీవ్రమైన విషాద స్వరూపాన్ని పొందాయి.

సెప్టెంబరు 7 న బ్రిటిష్ ప్రభుత్వ అభిప్రాయాన్ని వెల్లడించే పత్రికగా పరిగణించబడే లండన్ "టైమ్స్" జకోస్లావాక్ సరిహద్దు ప్రాంతాన్ని జర్మనీకి యిచ్చివేయాలని తన సంపాదకీయంలో బహిరంగంగా వ్రాసింది హిట్లర్‌కు ప్రోత్సాహం అభించింది సెప్టెంబరు 12 న న్యూరన్‌బర్గ్‌లో నాజీ పార్టీ సభలో ప్రసంగిస్తూ జకోస్లావాక్ ప్రజలమీద వారి నాయకులమీద విరుచుకుపడ్డాడు. అంతకు ముందెన్నడూ విమాన ప్రయాణంచేయని ముసలి బ్రిటిష్ ప్రధాని ఛాంబర్లేన్ హడావిడిగా విమాన ప్రయాణం చేయవలసివచ్చింది. నాజీ నియంత తానుగా ఎలాంటి సూచనలూ ప్రదర్శించకపోయినా, అతని చుట్టూ మాదుసాన్లు ప్రదక్షిణం చేయడం మాత్రం బ్రిటిష్ సామ్రాజ్య నాయకులకి పరువు తక్కువగా కన్పడలేదు. జకోస్లావాక్ సరిహద్దు ప్రాంతాలను హిట్లర్‌కు అప్పగించడానికి ఛాంబర్లేన్ సెప్టెంబరు 15 వ బెర్చ్‌టెస్ గెడెకు వెళ్ళాడు. తత్ఫలితంగా ఫ్రాన్సుతో సంప్రదించిన పిమ్మట, యీ రెండు పాశ్చాత్య రాజ్యాలు, జర్మన్ మైనారిటీలోగల తన సరిహద్దు ప్రాంతాలను జర్మనీ కిచ్చివేయాలని జకోస్లావాకియాను కోరుతూ ఒక తుది హెచ్చరికవంటి లేఖను పంపాయి ఈ ప్రాంతాలను వదులుకున్నాక జకోస్లావాకియా సరిహద్దుల రక్షణకు జకోస్లావాకియా తన మిత్రతా సంఘాలను ముఖ్యంగా జకోస్లావేకియాను కాపాడేందుకు సిద్ధంగావున్న ఏకైక వ్యూహమైన సోవియట్ యూనియన్‌తోగల మిత్రత్వంధ్వారా రక్షించుకుంటే, యీ పాశ్చాత్య రాజ్యాలు వ్యతంటీ యిస్తాయని తెలియజేయబడింది.

అప్పటి జకోస్లావాక్ ప్రభుత్వం, దేశాన్ని రక్షించుకోదలచిన తన ప్రజలకుకూడా చెప్పకుండా, యీ ఆక్షేపానికి తలవొగ్గింది. సోవియట్ దేశం యిస్తానన్న సహాయాన్ని అధ్యక్షుడు బీనెస్ నిరాకరించేశాడు

తొలి అధ్యాయం ముగిసింది తొలివిజయం తిరవాత హిట్లర్ ఎలా గున్నాడో చూడడానికై సెప్టెంబరు 22 న మళ్ళీ ఛాంబర్లేన్ జర్మనీకి వెళ్ళాడు. ఇంకొక నాటకం ఆడవలసిన అవసరం యింది. జకోస్లావాకియాకు సైనికనిరాయుధీకరణ అవసరమైంది ఇంగ్లండ్ ఫ్రాన్సులకూడా అలాగే చేశాయి. లండన్, పారిస్‌లలో ప్రెంచిలుకూడా క్రమేణా "శాంతి పరిరక్షణకై జర్మనీకి తగ్గిస్తాయి" చెప్పేసారు. ఇక ఆమెనేనే ఉంటూ వుంటేట్టు యుద్ధోన్మాదాన్ని ఎదిరించడం అవసరమైంది.

"ఒక దూరదేశంలోని, తమకు అపరిచిత ప్రజలకుధ్య రేగే సంఘర్షణ" ఫలితంగా యుద్ధ చేయవలసి వస్తుందని సెప్టెంబరు 27 న ఛాంబర్లేన్ తన రేడియో ప్రసంగంలో నొక్కి చెప్పేడు.

సెప్టెంబరు 29 న దలదీర్, హిట్లర్, ముసోలినీలను కలుసుకునేందుకు ఛాంబర్లేన్ మ్యూనిక్‌కు వెళ్ళాడు వారు జకోస్లావాకియా ప్రజల అభిప్రాయ ప్రమేయం అవసరాన్ని మిన్నకుండా, వారిని అన్యక్రాంతం చేశారు వారిదు - క్రమణకు మార్గం ఏర్పడింది; సరిహద్దు ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నారు కొన్ని నెలల తరవాత మిగిలిన దేశాన్నికూడా హిట్లర్ కబళించాడు మ్యూనిక్‌తో ప్రారంభమైన హిట్లర్ దండయాత్రను ఎవరూ ఆపలేకపోయారు పోలెండ్‌పై దాడి జరిగింది; మ్యూనిక్ వ్యవహారం జరిగిన పిమ్మట ఒక ఏడాది గడవకముందే పోలెండ్‌ను పూర్తిగా ఆక్రమించుకోవడం జరిగింది. రెండు పాశ్చాత్య రాజ్యాలూ ప్రపంచమంతా వ్యాపించిన ఒక వినాశకర యుద్ధంలో చిక్కుకున్నాయి.

కాబట్టి అపఖ్యాతి పాలైన యీ మ్యూనిక్ విధానం మానవజాతిని యుద్ధం నుండి కాపాడలేదు సరికదా అందుకు భిన్నంగా, అత్యంత వినాశకరమైన ప్రపంచ యుద్ధానికి కారణమైంది. ఈ యుద్ధంలో 3 కోట్ల 70 లక్షలమంది మరణించారు. వారిలో 2 కోట్ల 10 లక్షల మంది సామాన్యపౌరులు యుద్ధంవల్ల కలిగిన అపారమైన నష్టం యింకా పూర్తిగా తొలగిపోలేదు నిర్బంధ శిబిరాలలో ప్రజలపట్ల బాధలను అంకెలలో చెప్పడం సాధ్యంకాదు.

బొంబాయి, సెప్టెంబరు 25

ఈనెల 20 వ తేదీన ఆంధ్ర యువజనసంఘం, విస్తృతసమావేశం జయప్రకాశనగర్‌లో జరిగింది. శ్రీ వద్దపల్లి వెంకటరెడ్డిగారు అధ్యక్షతవహించారు. సంఘ కార్యదర్శి ఆర్. సంపతరావు సంఘ జమా ఖర్చులు చదివి వినిపించారు. తరువాత సి. హెచ్. కృష్ణమూర్తిగారు సంఘనిర్మాణం, ఆంధ్రజనోత్సవం, కళ్యాణం జరిపించడం గురించి మాట్లాడారు.

338 ఏళ్లనాటి చైనా చక్రవర్తి భౌతిక అవశేషాలు

దాదాపు రెండు వందల సంవత్సరాల అంతర్యుద్ధ చరిత్రను మీదట సుమారు 338 ఏళ్ళనాటి చైనా చక్రవర్తి, ఆయన ఇద్దరు రాణుల భౌతికావశేషాలు, సమాధిచేసినప్పటి కిరీటాలు బంగారు ఆభరణాలతో ఉన్న పేళ్ళలతో ఇప్పుడు బైటపడ్డాయని సమాచారం తెలియజేసింది.

1620 సంవత్సరంలో మింగ్ వంశపు రాజు వాంగ్లి చనిపోయాడు. ఆయన ఇద్దరు భార్యల మృతదేహాలను కూడా చక్రవర్తి సమాధిలోనే ఉంచి ఒక పెద్దసమాధి గోరీ నిర్మించారు ఈనాటికీ చెక్కుచెదరకుండా ఉన్న మింగ్ రాజుల గోరీలలో ఇది ఒకటి 65 అడుగులలోతున గోరీలలోఉన్న కళాపేటికలచుట్టూ పంచిన అపారమైన ధనరాసులు, నిల్కబస్త్రాలు ఎల్లా ఉంచినవి అల్లా వున్నాయి. మింగ్ వంశపు కాలంనాటి నిల్కా ఎల్లా వుంటుందో మెట్టమొదటిసారిగా ఇప్పుడే కనుపించింది. ఈ నిల్కా వస్త్రాలలోనూ బంగారు, వెండి కడ్డీలు, రకరకాల తళగరం, వింగాటి ఆభరణాలు, అతి ఖరీదైన బంగారు, వెండి, తామర లోహపాత్రలుకూడా పేటికలలో ఉన్నాయి.

కళపేటికల సరసనే సమాధి వస్తువులు నిండిన పెట్టెలున్నాయి: చక్రవర్తి కవచం, ఖడ్గం, విల్లుబాణాలు చక్రవర్తి గుణగణాలను తెలుపుతున్న దాయఖుదాలు, మహారాణి కిరీటాలు కూడా ఉన్నాయి.

రెండు అరలుగల కళపేటికలో చక్రవర్తి శవం ఉంచారు. కుళ్ళులో కంకాళం మాత్రం మిగిలివుంది. కల్లా నిల్కబస్త్రాలు బంగారు అంచుగల కిరీటం పెట్టిమీద ఉంది. దువ్విన తలకట్టులో బంగారు పిన్ను నూదులున్నాయి. రంగులు వేసి బుటేదారి పనిచేసిన కాలిజోళ్లు ధరించాడు

ఇద్దరు రాణుల కళపేటికలు మిన్నవిగా ఉన్నాయి. రాణుల తలకట్టులు ఛద్రంగా ఉన్నాయి బంగారు ఆభరణాలు ఏవిధంగా ధరించినవి అవిధంగా ఉన్నాయి.

ఈ చలువరాతి గోరీ ఇంగ్లీషు టి అక్షరంవలె నిర్మించబడింది. ఇందులో రెండూ పొడుగాటి గదులున్నాయి ఈరెండూ, ప్రధానమైన గదికి చేరి ఉన్నాయి. ప్రధాన మందిరంలో మూడు చలువరాతి సింహాసనాలున్నాయని అందులో పూజా ద్రవ్యాలు, సాంబ్రాణి, కొవ్వొత్తులు పెట్టేస్టాండులు అందులో ఉంచిన కొవ్వొత్తులు, పెద్ద వింగాటి నూనె దీపాలు, అందులో ఇంకా ద్రవరూపంలోనున్న నూనె యథాప్రకారంగా ఉన్నాయి.

చింగ్ వంశపు రాజులకు పూర్వం ఉన్న మింగ్ వంశపు రాజుల తాలూకు వస్తువాహనాలు లభ్యం కావడం ఇదే మొదటిసారి.

డా॥ పి. శోటయ్య యం డి; టి. డి. డి. టి. బి. లెక్చరర్, ఆంధ్ర మెడికల్ కాలేజ్; మెడికల్ ఆఫీసర్ ఇన్‌స్టిన్సిక్, కింగ్ జార్జి హాస్పిటల్ విశాఖపట్టణం.

భారత ప్రభుత్వం అనుమతించిన టి. సి. యం. ప్రోగ్రాం క్రింద ఫ్రీడ్ మరియు టి. బి. వ్యాధుల గురించి మేనల్ జ్యాయిన్ హాస్పిటల్, డెనివర్ లో ఉన్నత విద్య నభ్యసించుటకు వాషింగ్టన్‌కు వెళ్ళారు.

భారతదేశంలో గుత్త పెట్టుబడిదారీ సంస్థలు

[మన జాతీయ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తున్న గుత్త పెట్టుబడిదారీ సంస్థల కార్యకలాపాలనూ, అధికారాలను అదుపులో పెట్టాలనికోరుతూ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. కుష్టన్ ఆగస్టు 16 వ తేదీన లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ సందర్భంలో ఆయన యిచ్చిన ఉపన్యాస సారాంశాన్ని దిగువ యిస్తున్నాము. లోక్‌సభ ఆ తీర్మానాన్ని చర్చించేందుకు అనుమతించలేదు.]

భారత రాజ్యాంగ చట్టం 39 వ ఆర్టికల్ ఇలా చెప్తోంది.

"ఈ దిగువ అంశాలను సాధించే విధంగా రాజ్యాంగం తన విధానాన్ని కొనసాగించాలి.

"సర్వజనులకు సౌఖ్యం కలిగే విధంగా దేశంలో వున్న భౌతిక సంపదలపై హక్కునూ, పెత్తనాన్నీ అందరి చేతులలో ఉంచాలి.

"సంపదలూ, ఉత్పత్తి సాధనాలూ కొందరి చేతులలో కేంద్రీకృతం కావడమూ, జనానికి నష్టం కలుగడమూ సరయిన పద్ధతిలో మన ఆర్థిక వ్యవస్థ నిర్వహించబడాలి"

పార్లమెంటు ప్రజలహక్కుల్ని కనుగలిగి కాపాడాలి. రాజ్యాంగ చట్టాన్ని బలపర్చాలి రాజ్యాంగ చట్టంలోని ముఖ్యమైన అంశాలను చూపి, దానిని అమలుజరిపేటట్లు ప్రభుత్వ నిర్వాహకులమీద మనం వొత్తిడి తేవాలి ప్రభుత్వం నిర్వహించవలసిన ఒక ముఖ్యమైన ఆర్థిక సమస్యను ఇక్కడ చర్చించడం సముచితమే.

రెండో పంచవర్ష ప్రణాళికను ఈ పార్లమెంటు ఆమోదించి, దానిని అమలుజరిపేటందుకై ప్రభుత్వానికి అవకాశమిచ్చింది. దానిలో..

"ఆదాయాలలోనూ సంపదలలోనూ వున్న హెచ్చుతగ్గుల్ని తొలగించి, ఆర్థికాభివృద్ధి ఇప్పటికన్నా చాలవరకు సమంగా పుంజుకోవటట్లు పంచడం"ఒక ముఖ్య కర్తవ్యంగా పేర్కొనబడింది.

రెండో ప్రణాళిక [illegible] చరిత్రలో [illegible] ఐదుండి. [illegible]

"ఆర్థికాభివృద్ధివలన కలిగేలాభాలు సమాజంలో సౌకర్యాలేమీ లేని ప్రజానీకానికి అధికాధికంగా లభించేలా చూడాలి. ఆదాయాలు, సంపద, ఆర్థికస్థోమతు వీటి కేంద్రీకరణను క్రమక్రమంగా తగ్గించాలి"

[రెండోపంచవర్ష ప్రణాళిక పు 22]

ఐదుగురేళల ఆర్థిక సమస్యను చర్చిస్తూ ప్రణాళిక ఇల్లా చెపుతూంది:

"ఒకమూల అభివృద్ధికానసాగుతూ, రెండోమూల ఆర్థిక సాంఘిక అసమానతలు తగ్గేవిధంగా ఉత్పాదక కదలికల్నీ, వర్గసంబంధాల్నీ సమన్వయ పరచుకోవాలి. ఇంత ఆలస్యంగా అభివృద్ధి కార్యక్రమాల్ని చేపట్టిన బడుగుదేశాలను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇదే... ఇప్పుడు ఆదాయాలలో, సంపదలలో అసమానత అన్నాయి. వాటిని పరిచెయ్యాలి. అభివృద్ధితోపాటు ఈ అసమానతలు ఇంకా పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి." (పుట. 33)

"ఎందుకనాని ఈరోజునుంచి నీ డబ్బులు ఖర్చు పెట్టేవాడ్ని ఏమీ వద్దు. అసలీ రోజునుంచి మాతో స్నేహం చేయకు" అన్నాడు గోపీ.

ఈమాటుతో పాండు, సూర్యంల ముఖాలు వివర్ణంచాయి.

"సరే! నేను మీతో స్నేహం చేయను కాని ఏదో ఒకరోజున చెప్పకుండుటలు విని విరోధం పెట్టుకున్నందుకు విచారించకపోకు" అని వెళ్ళిపోయాడు మురళి.

మురళి చెప్పకుండుటలు చేటుపట్టినట్లు పాండుకు కోపం వచ్చింది.

"చెప్పకు మాటలంట! చెప్పకు మాటలు! ఎవరో ఆడలేక ముద్దెల పీటిదన్నాడట! అట్లా ఉంది వీడి సంగతి"

"సరేలే! ఇంక మనకెందుకు వాడిని మనలోనుంచి పంపించి వేశాంగా"

"అంటే ఊరుకుంటారా! ఎప్పుడో ఒకప్పుడు వీడి పని చెప్పకుండా ఊరుకుంటారా!"

"ఏమీ! నువ్వు అట్లాగే అంటున్నావ్! అది సరేగాని మొన్న వాడ్ని ఎన్నడో తెలుసా?"

"ఏమన్నాడు?"

"గోపీ నా నోట్సు తీసుకెళ్ళాడు గాని వాడి నోట్సు నాకివ్వకుండా అన్నాడు"

"నే చెప్పేదూ యిదివరకలేకే! నా నోట్సు యిస్తూనే ఉంటాను! ... యింతకీ ఎవరితో అన్నాడు? నీతో నేనా ?"

"నా తో కాదు ప్రాణ్ణున క్లాసులో ఎవరితోనో అంటుంటే విన్నా"

"సరే రేపు అడుగుతాను"

* * *

మరుసటిరోజు స్కూలుకు వెళ్ళేటప్పుడు గోపీ మురళిని "వీరా! నా నోట్సు నీ కివ్వకుండా నీ నోట్సు పట్టుకెళతానని ఎవరితోనో అన్నావటగా!" అని అడిగాడు.

మురళి ఆశ్చర్యపడుతూ "లేదే! నేననలేదే! నీకెవరు చెప్పారు?" అన్నాడు.

"ఎవరో చెప్పారులే!"

"నిజంగా నేనెవరితో మా అనలేదు"

"అరే"— ఇక ఆ విషయాన్ని అలా వదిలేశారు

ఆ పూట అలా గడిచిపోయింది సాయంత్రం అయింది స్కూలు విడిచిపెట్టారు. గోపీ తన కాంపోజిషన్ పుస్తకం తెచ్చుకోడానికి ఇంగ్లీషు మాష్టారుదగ్గరకు వెళ్ళాడు. గోపీ వచ్చేవరకు పాండు, మురళి స్కూలు బయట నిలుచున్నారు గోపీరాగానే పాండు గోపీని పక్కకు తీసుకువెళ్ళి "అరే! నీదు సూర్యంతో ఏమన్నాడో తెలుసా? కుబుసుట వాడిని బలవంతాన హోటలుకు తీసుకు వెళ్ళి వాడిచేత డబ్బులు పెట్టిస్తామట ఇందాక సూర్యంతో చెప్పాడట" దాంతో గోపీకి కోపం వచ్చి బలగా వెళ్ళి మురళిని "నన్ను మేనా?" అని అడిగాడు

"అబ్బే నేనలేదే! అసలు నేని వ్యాళ్ళ సూర్యంతో మాట్లాడాంలే!"

"ఎందుకు అబద్ధాలు! - పాండు

"అబద్ధాలు కాదు... ఆ పనులు చూడ - కావాలని ఎవరో కల్పించి చెబుతున్నట్లున్నారు"

"నువ్వన్నట్లు సూర్యం చేత చెప్పించవా?"

"చెప్పించు!"

పాండు ఆ దగ్గర్లోనే ఉన్న సూర్యాన్ని కేకవేసి, సూర్యం రాగానే "నీతో వాడు తనని బలవంతంగా కాఫీ హోటలుకు తీసుకు వెళ్ళి డబ్బు పెట్టిస్తారని అనలా?" అని అడిగాడు

అంతకు ముందే యిద్దరూ కూడ బలక్కుని ఉన్నారు గనుక సూర్యం అవునన్నాడు

"ఏం! ఇప్పుడేమంటావు. నువ్వు చెప్పావని చెబుతున్నాడు" అని గోపీ మురళిని అడిగాడు.

"నేను చెప్పలేదు"

"అయితే వాడు అబద్ధం ఆడుతున్నాడా?... ఆడవలసిన అవసరమేమిటి?"

"ఏమో: ఆడుతున్నాడేమో!"

"ఎందుకనాని ఈరోజునుంచి నీ డబ్బులు ఖర్చు పెట్టేవాడ్ని ఏమీ వద్దు. అసలీ రోజునుంచి మాతో స్నేహం చేయకు" అన్నాడు గోపీ.

ఈమాటుతో పాండు, సూర్యంల ముఖాలు వివర్ణంచాయి.

"సరే! నేను మీతో స్నేహం చేయను కాని ఏదో ఒకరోజున చెప్పకుండుటలు విని విరోధం పెట్టుకున్నందుకు విచారించకపోకు" అని వెళ్ళిపోయాడు మురళి.

మురళి చెప్పకుండుటలు చేటుపట్టినట్లు పాండుకు కోపం వచ్చింది.

"చెప్పకు మాటలంట! చెప్పకు మాటలు! ఎవరో ఆడలేక ముద్దెల పీటిదన్నాడట! అట్లా ఉంది వీడి సంగతి"

"సరేలే! ఇంక మనకెందుకు వాడిని మనలోనుంచి పంపించి వేశాంగా"

"అంటే ఊరుకుంటారా! ఎప్పుడో ఒకప్పుడు వీడి పని చెప్పకుండా ఊరుకుంటారా!"

ఒక్కొక్క టిక్కెట్టు అర్ధరూపాయి మొదటి బహుమతి గ్రామఫోను, రెండవ బహుమతి సూట్ కేసు, మూడవది ఫ్లాస్కు. ఆ తరువాత బహుమతులు సబ్బుపెట్టెలు, దువ్వెనలు, తలపిన్నులు లాంటివి

గోపీ లాటరీ వేద్దామా? వద్దాఅని ఆలోచిస్తున్నాడు. పాండు, సూర్యం యిద్దరూ మొదటి బహుమతి తప్పకుండా వస్తుందంటున్నారు. ఒకవేళ పొరపాటున మొదటిది తప్పిపోతే తప్పకుండా రెండవదో, మూడవదో వస్తుందంటున్నారు. ఆ వచ్చినదానిని అమ్మి ఖర్చుపెట్టుకోవచ్చు లాటరీ కట్టి నుంటున్నారు. వేద్దామా? వద్దా? వేయడమే మంచిది. కొద్దిరోజులైనా దొంగతనం చేయవలసిన అవసరం ఉండదు. మరి లాటరీ వేయడానికి డబ్బులు లేవే! పెన్ను అమ్మిన డబ్బులు అయిపోనయ్యే! మరి ఎట్లా? ఈ ఒక్కసారికి పాన్న జేబులో తీద్దాం!"

లాటరీ టిక్కెట్టు ఆదివారంనాడు తీస్తారు

* * *

ఎరుపుమాదిన ఆదివారం రాకే వచ్చింది తొమ్మిది గంటలకు గోపీ, సూర్యం, పాండు ధనదేవీ విలాస్ దగ్గరకు చేరుకున్నారు. వీళ్ళు వెళ్ళేటప్పటికే అక్కడలాటరీకట్టిన పెద్దలు రిక్షావాళ్ళు, నౌకరీ వాళ్ళు, విద్యార్థులు, ఊరికే చూడడానికి వచ్చినవాళ్ళు అంతా గుమిగూడి ఉన్నారు. అప్పటికే టిక్కెట్లు తీయడమైపోయింది. బహుమతుల చదువుతున్నారు.

...మాటఅయిదు... దువ్వెన...

తూటఆరు... పెట్టె... తన నంబరు దగ్గరకు వచ్చింది... ఇంకా వాళ్ళు నాజ్జ!...మాటవీదు... దువ్వెన... మాటఎనిమిది... ఫ్లాస్కు... మాట తొమ్మిది... సబ్బుపెట్టె. ఇక ఒక్క నంబరే... తూటపది... పన్ను... వచ్చేసింది..... నంబరు వచ్చింది...మాట పదకొండు ...గ్రామఫోను వస్తుంది...ఇంకా మొదటి మూడు ఎవ్వరికీ రాళ్ళలేదట...దువ్వెన!... దువ్వెనా వచ్చింది!...ఆఖరికి ఫ్లాస్కూ గూడా రాలేదూ!...మాట పన్నెండు ... గ్రామఫోను...మాట పన్నెండుకు వచ్చిందా?...పన్ను నంబరేగా పొరబాటు పడిందేమో!...ఎవరో అంటున్నారు మాట పన్నెండు తమ పోలుకు వస్తుందేనట! తమపోలుకు వస్తుందేనట! అబ్బే దీనిలో ఏదో మోసంఉందన్నమాట! గోపీ అలాగే ఆలోచిస్తూ నిలబడ్డాడు. ఇంతలో ఏదోమోత వినబడి తన లోకంలోకి వచ్చాడు...రెండు బండిల రెండు... గాజుగ్లాసు...రెండుబండిల మాటు ...తెలుపిన్నుల ప్యాకెట్...అప్పుడు గాని తను ఎక్కడ ఉన్నది జ్ఞాపకం రాలేదు పక్కకు తిరిగి చూచాడు. పాండు, సూర్యం ఎవరికి ఏమివచ్చింది చూస్తానని అటు వైపు వాళ్ళను చూడాగానే గోపీకి తెలియకుండానే కోపం వచ్చింది.

"వస్తుంది! వస్తుంది! అన్నారు. ఏమివచ్చింది? దువ్వెన! చేవ దువ్వెన!" అని కోపంగా ఆ వచ్చిన దువ్వెనను తీసుకోకుండా యింటికి బయలుదేరాడు. వాళ్ళూ వెనకే బయలుదేరారు

"ఎందుకు రాలేదో తెలియకుండా లేదురా! గ్రామఫోను మనకే రావాల్సింది" తమకోసమే గ్రామఫోను అక్కడ ఉన్నట్లు మాట్లాడారు పాండు.

సూర్యం అందుకుని "అది ఈ పోలుకు వస్తుందేనే వచ్చిందంటే దాంట్లో ఏదో మోసం ఉంది" అన్నాడు.

గోపీ ఏం మాట్లాడలేదు

మళ్ళీ పాండు ఓదార్చుతున్నట్లుగా "అవురా! మనకే వచ్చేది పొరబాటున కొద్దిలో తప్పిపోయింది. ఫరవాలేదులే! మనలాంటి వాళ్ళు బోలెడంతమంది వున్నారు పాలలా పెన్నులు, అదా తిలపిన్నులు, చేవ దువ్వెనలు వచ్చిన వాళ్లు! ఫరవాలేదులే! ఈసారి తప్పకుండా వస్తుంది" అన్నాడు.

గోపీ కోపంతోనూ, దుఃఖంతోనూ "ఫరవాలేదులే! ఫరవాలేదులే అని ఎప్పుడూ చేతుని దొంగతనం చేయించారు. ఇంట్లోనూ చేయించారు. స్కూలులోనూ చేయించారు. ఫరవా లేదులే అన్నారు - దొంగతనంగా రాత్రిళ్ళు పిసినారులను తీసుకు వెళ్ళారు. చదువు..."

ఇంతలో పాండు అడ్డుపడి "ఇక ఆపు! నువ్వు డబ్బులు తీసింది, పెన్నులు తీసింది నీ కోసమా? మా కోసమా?-నీకోసం డబ్బులు తెచ్చుకుని మేం తెప్పించాకుంటూనే! ఈసారి అను చెపుతాను—మళ్ళీ యింటికి చేరవు"

"మరి చేస్తావేంటి?"

"మళ్ళీ అను - ఏం చేస్తా మా యాగ్రహవుగాని" ఈసారి సూర్యం బెదిరించాడు.

"మళ్ళీ అంటాను! మళ్ళీ మళ్ళీ అంటాను! లక్షసార్లంటాను! మీరు నాచేత దొంగతనం చేయించి..." అంతే! పిడుగు మీద, ముక్కు మీద, నెత్తి మీద ఎక్కడ పడితే అక్కడ దెబ్బలు పడ్డాయి. ముక్కు కుదుచుకుని మాట్లాడు. రక్తం!... రక్తం చూడగానే ముగ్గురికీ చేతులెత్తిపోయింది. వెంటనే పాండు, సూర్యం అక్కడి నుంచి పారిపోయారు. గోపీ ఏంచేయడానికి తోచక చేతికి అంటిన రక్తాన్ని చూచుకుంటూ నిలబడ్డాడు

ఆ రోడ్డుమీద ఎక్కువ మంది జనంలేరు రాకపోకలు నిమ్మకుండ్యాగానే ఉంది. ఉన్న కొద్దిమంది ఎక్కడో దూరాన ఉన్నారు ఆ రోడ్డుమీద ఉన్నవన్నీ పెద్ద పెద్ద బంగళాలు రోడ్డు

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 27

(ప్రభుత్వాన్నం 1 వరకు)

బంగారం ధరలు

కేలిమి : పట్టా	108	0 0
మూస	107	8 0
నగరము	72	12 0
100 తులములు	185	0 0
తులము	1	14 0

ధాన్యం ధరలు

24 కిలోలు రు	29	0 0
కంకనన్నాలు	26	8 0
12 కిలోలు	26	4 0
అక్కర్లు	25	8 0
తరుగు	25	4 0
కొనాయిలి	25	0 0

బియ్యం ధరలు

24 కిలోలు (కొత్తవి) రు.	73	0 0
కంకనన్నాలు	62	0 0
12 కిలోలు	59	8 0
అక్కర్లు	59	0 0
తరుగు	58	0 0
కొనాయిలి	57	0 0

అపరాల ధరలు

అనపకాయలు 240 కాం	48	8 0
కందులు	55	0 0
పల్లకాయలు(మూగాలి)	65	0 0
పచ్చకాయలు 230 కాం	66	0 0
పచ్చకాయలు(పెట్టని)	55	0 0
శనగలు (శేకాలి)	53	0 0
,, (పంగాలు)	48	0 0
మినుములు (26 కుంచాలు)	22	0 0
పెసలు	46	0 0
శ్రీనగాలు	46	8 0
పంచదార (తయ్యారు)	104	8 0
కొబ్బరిచూడి దళ్ళ	89	6 0
కొబ్బరి తురుగు	9-8-0	13 0 0
తెల్లం ,,	4-4-0	6 12 0
పిర్చి ,,	16-8-0	23 0 0
పిప్పళ్లి ,,	2-4-0	2 15 0
చింతపండు ,,	4-12-0	6 10 0
ఉప్పులూరు ,,		83 8 0
తేయాకు×కట్ట 177 కా		
జగ్గయ్యపేట		71 8
కోదాడ		72 8 0
నూనె మిలుగు		19 0 0
,, కేజీ 160 కాయలు		22 0 0
కొబ్బరికాయలు 1000 పాత		228 0 0
,, కొత్త		190 0 0
కుంపటి 100		98 0 0
కిళ్లీ పొగాకు సెప్టెంబరు		91 12 0
కమ్మలు 2 వ పట్టు		9 0 0
కమ్మలు 3 వ పట్టు		10 8 0
ఆస్ట్రేలియా గోధుమలు		43 0 0
జడ		66 0 0
కందిపప్పు		66 0 0
పెసరపప్పు		51 0 0
మైదా పెద్దకట్ట		59 0 0
,, చిన్నకట్ట		44 0 0

ప్రెసిడెంటు
ఫౌంటెన్ కలము

విశాలాంధ్ర చందా దార్లకు విజ్ఞప్తి

చందా చెల్లించి పోస్టుద్వారా కొనువారు, చెల్లించిన సొమ్మునకు, ఏతేదీవరకు పత్రిక మీకు వచ్చునో ఆ తేదీ మీకు వచ్చు పత్రిక అడ్రసుపైవేసి యుంటుంది. దీనితో పాటు మీ చందా నెంబరు కూడా వేసి యుంటుంది. దీనిని గమనించి తిరిగి చందా దారులుగా చేయు వారు చందా అయిపోవు నాటికి సొమ్ము చెల్లిస్తూ మీ నెంబరు కూడా తెలియజేస్తూ ఉండాలి. ఉత్తరములు వ్రాయునప్పుడు కూడా మీ చందా నెంబరు వేసి వ్రాస్తూ వుండాలి.

చందా వివరాలు

పోస్టు ద్వారా	
1 సంవత్సరచందా	26-0-0
6 మాసాలకు	13-0-0
3 మాసాలకు	6-75
2 మాసాలకు	4-60
1 మాసానికి	2-30

—మేనేజరు.

మార్కాపురంలో పలకల పరిశ్రమ దుస్థితి

తాలూకా కమ్యూనిస్టు కమిటీ హెచ్చరిక

మార్కాపురం, సెప్టెంబరు 26

మార్కాపురం తాలూకా భారత దేశంలో పెద్దదైన పలకల పరిశ్రమకు కేంద్రంగా వుందని, కాని పరిశ్రమకు కేంద్రప్రభుత్వాలు (ప్రభుత్వాలనుండి తగిన ప్రోత్సాహం లేకపోవుట ఈ పరిశ్రమ నేడు అధ్వాన్న పరిస్థితిలో వుందని, ఈ విషయమై తక్షణమే ప్రభుత్వం శ్రద్ధవహించాలని ఈ నెల 22 న యిక్కడ జరుగబోతున్న కమ్యూనిస్టు జిల్లా మార్కాపురం కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది.

మార్కాపురం పంటలు బాగుగా పెరిగిన త్రిపురాంతకం ఫిర్కాలోని తిరిధాములకు శిస్తురద్దుచేయవలసిన ప్రభుత్వాన్ని కోరుతూ కమ్యూనిస్టు జిల్లా మార్కాపురం కమ్యూనిస్టు కమిటీ ఈ నెల 22వ సమావేశమై తీర్మానించింది.

నీటి వనరుల నిర్మాణావశ్యకత

ఈ తాలూకాలో నున్నంత భూసమతి (పలకు సరానికి 7 ఎకరాలు) ఏ తాలూకాలోను దాదాపు లేదు. కాని భూములన్నియు నిస్సారమైన పర్రె, ఎర్రభూములు. పారంతయైనది 8% మాత్రమే ఈ తాలూకాకు భవిష్యత్తులోనూడ ఏ మేజరు ప్రాజెక్టుపథకాలు ఖరీదుచేయవలసిన లేవు. ఇక మధ్యరకం ప్రాజెక్టులు నిర్మించబడలేదు. చిన్న చిన్న నీటి వనరులు దాదాపు 80కి పైగా వున్నవి (చెరువులు, కుంటలు) మరమ్మతు ఏమాత్రం జరగలేదు.

ఈ తాలూకాలో వేయబడుతూ వున్న పంటలన్నియు దాదాపు ఆహార పంటలే అయినా గూడ నీటివనరులు లేనికారణంగా, ఈ తాలూకాలో ఎల్లప్పుడు కరువు కాటకాలు తాండవిస్తూవుంటాయి. అందువలన ఈ తాలూకాను అభివృద్ధి పరచుటకుగాను ఈ క్రింది నీటివనరులవిషయమై ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవలెను.

మర్రిచెరువు ప్రాజెక్టులు

త్రిపురాంతకం ఫిర్కాలో మూడు వేముల దగ్గర జాల్లవారుగుడు అనే కట్టడంద్వారా 2000 ఎకరాలు పుల్లల చెరువు దగ్గర చిన్నకండ్లేరు ప్రాజెక్టు (1940-43 ఎస్టిమేటు రు 8 లక్షలు) ద్వారా 600 ఎకరాలు, దోర్నాల ఫిర్కాలో బొమ్మలాపురం వద్ద రాళ్ళ వాగుకు అనే కట్ట కట్టడం ద్వారా 2000 ఎకరాలు కాటకారి పల్లి చెరువుకు తీగలేరు కాలువ త్రవ్వడం, కట్ట పురస్కిమ్మాణంద్వారా 2000 ఎకరాలు, యిదేపల్లి ప్రాజెక్టు ద్వారా 80 ఎకరాలు, మూగాడు ఫిర్కాలో తీగలేరుకు తోకపల్లె దగ్గర పాలుకుటుట్టి కడి - ఎడమ కాలువలు త్రవ్వడంద్వారా 2000 ఎకరాలు, మార్కాపురం ఫిర్కాలో చుండ్లకమ్మకు శాయాదుపల్లె దగ్గర వుండే పాలుకుటుపు బ. అడుగు ఎత్తుకేవడంద్వారా, ఎడమ కాలువ త్రవ్వడంద్వారా వేములకోట చెరువుకు నీళ్ళు వదలడం - తరువాత అలుగుద్వారా నాగులవరం చెరువుకు నీటివస్తాయి చేయుటద్వారా 500 ఎకరాలు మాగాణిగా పారయ్యే అవకాశం వుంది. వీటి నిర్మాణానికై ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి.

తాలూకాలోని గంటి, కొలుకుల, మార్కాపురం చెరువులను మరమ్మత్తు చేయాలనికూడ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశాం.

ఈ తాలూకాలో రిజర్వు ఫారెస్టు విస్తీర్ణం దాదాపు 4 లక్షల ఎకరాలు. ఇంత రిజర్వుఫారెస్టులు తాలూకా రాష్ట్రంలో దాదాపు ఈ అటవీ ప్రాంతంలో తాలూకాలోని 8 వేల మంది కుటుంబాలకు వ్యాపారాలపై జీవనోపాధులేక క్రింద పైభూములు మండాయపడి వారిని కాపాడాని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాం.

పలకల పరిశ్రమ

తాలూకాలోని పలకల పరిశ్రమపై క్రింది తీర్మానం చేశాం.

మార్కాపురంతాలూకా భారతదేశంలో పెద్దదైన పలకల పరిశ్రమకు కేంద్రంగావున్నది. ఈ పరిశ్రమ మీద దాదాపు 6000 మంది కూలీలు పనిచేసి జీవిస్తున్నారు. 10 వేల మంది జీవనాధారమైన ప్రధాన పరిశ్రమగాయున్నది. కాని పరిశ్రమకు కేంద్రప్రభుత్వాలనుండి తగిన ప్రోత్సాహంలేక ఘోరంగా ఈ పరిశ్రమ నేడు అధ్వాన్న దశకు అనేక విషయాలలో కార్మికవర్గ జీవితం దుర్భరమైపోతున్నది. తయారైన పలకలకు మార్కెటు సౌకర్యాలు, విక్రయాలకు ఎగుమతి సౌకర్యాలు ఏ మాత్రం ప్రభుత్వం కల్పించలేదు. సంవత్సరం 13 దాదాపు 3 లక్షల రూపాయలు రవాణా ఖర్చులద్వారా కేంద్ర ప్రభుత్వానికి వస్తూ వున్నప్పటికి మార్కాపురం ప్రత్యేకించి పలకల పరిశ్రమలో సామాగ్రి పెట్టుబడులకు మెరుగు లేకపోవడంవల్ల ఎండవాటకు సరుకు వెడిపోవడంద్వారా వ్యాపారస్థులకు నష్టం వస్తూ వున్నది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే రైల్వేస్టేషనులో పెట్టు తీయించాలి. ఈ పనులన్నీ ప్రాంతము (డిస్ట్రిక్టు కాదు) ప్రభుత్వం స్వాధీనపరచుకొని రాయితీ పన్నును రు 6-4-0 నుండి రు 3-0-0కు తగ్గించాలి.

పెదపడ్లపూడి రాజకీయ పాఠశాల

మంగళగిరి, సెప్టెంబరు 28

గుంటూరుతాలూకా పెదపడ్లపూడి లేబర్ట్రస్టు మార్కెట్ సినిమాహాలులో ఈ నెల 17 వ తేదీనుంచి 21 వ తేదీ వరకూ అయిదురోజులపాటు జరిగింది. రోజూ ఉదయం 12 గంటలు మొదలూ సాయంత్రం ఆరు గంటల వరకూ తరగతులు నడిచాయి.

చుట్టుపట్ల గ్రామాలయిన గూడెక్కి, పెదపడ్లపూడి, లేపేంద్రపాడు, పెద్దపూడి, కొత్తపాలెం, చిర్రావూరు, పెదపాలెం, తుమ్మపూడి, పిల్లపాలెం, కాజ, ఇంగువపురం గ్రామాలనుంచి విద్యార్థులుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులూ సుమారు ఏభైమంది హాజరయ్యారు.

శ్రీ కంభంపాటి పర్వతరావుగారు 'జాతీయోద్యమ చరిత్ర', శ్రీ మద్దూరు చంద్రశేఖర్రావుగారు 'అంతర్జాతీయకమ్యూనిస్టుపార్టీ చరిత్ర' పార్టీ నిర్మాణాలపరించి, శ్రీ మూకి నేని బసవపున్నయ్యగారు పార్టీ పాలసీ గురించి, శ్రీ కడియాల గోళ్లలరావు గారు ఆంధ్ర-కాంగ్రెస్ నిర్వహణ గురించి చెప్పారు. తాలూకా కమ్యూనిస్టు కార్యదర్శులు శ్రీ వాకాళ్ళ రామకృష్ణయ్యగారి తుదివీడుకోలుతో జరుపబడిన ధ్యానాలతుధ్య పాఠశాల ముగిసింది.

సింగన్నపలస పంచాయితీ

పాలకొండ, సెప్టెంబరు 19

పాలకొండ తాలూకా సింగన్నపలస మైదాన పంచాయితీ బోర్డు ఎన్నికలు జరిగాయి. పోటీ లేకుండా అప్పారావు సూర్యయ్య, కానిన కిట్టి సూర్యనారాయణ, చోళంగుల అప్పల నాయుడుగార్లు ఎన్నికైనారు. మిగతా 3 స్థానాలకు 6 గురు పోటీదారులుగా శ్రీ ముద్దన కృష్ణమూర్తి, బిరిడి సూర్యనారాయణ, పడాల వరసయ్యగార్లు ఎన్నికైనారు. స్త్రీస్థానంలో నాలుగు ఓట్ల తేడాతో 2 స్థానాలు మెజారిటీతో విజయాంధ్రా. ప్రెసిడెంటుగా శ్రీ ముద్దన కృష్ణమూర్తిగారు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పూనువల్సు పంచాయితీ

పూనువల్సు, సెప్టెంబరు 20

జొన్నవలస తాలూకా పూనువల్సు పంచాయితీకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా శ్రీ కెత్తి రామనాయుడు, ఉపాధ్యక్షులుగా శ్రీ గొల్లపల్లి అప్పలస్వామినాయుడు గారలు ఎన్నికైనారు. వారుగాక మరో ఐదుగురు సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సంగెం ప్లాంటు కేంద్రం

సంగెం, సెప్టెంబరు 22

వరంగల్లు తాలూకా సంగెం ప్లాంటు కేంద్రం ఎన్నడప్పటినుంచో పనుకట్టబడి ఈ నెల 3వ తేదీ ప్లాంటు సభ్యుల సమావేశం చర్చించి, పర్వత గిరిలో స్థాపించాలని నిర్ణయించారు. కాని సభ్యులలో కొద్దిమంది తమ పలుకు బడిని వినియోగించి ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సంగెంలో ఏర్పాటు చేయించాలని చూస్తున్నారు.

వరంగల్లుకు 8 మైళ్ళలోనే వున్న సంగెం గ్రామంలోనే ఆరోగ్య కేంద్రంకంటే సంస్థలు నెలకొల్పడం కన్నా ఈ ప్లాంటుయూనిట్ రేపే జనభాగలిగి చుట్టుపట్లలో పెద్ద గ్రామాలున్న పర్వతగిరికంటే చేరువ బడిన గ్రామంలో స్థాపించడం మంచిదని ప్లాంటుసభ్యులలో అభిప్రాయం అభిప్రాయం. ఈ సందర్భంలో పర్వతగిరి పంచాయితీ కూడా వ్యతిరేకిస్తే ప్లాంటుకేంద్రం స్థాపించాలని కోరుతూ తీర్మానించింది.

చిర్రూరు జిల్లా పూనూరులో ఈ నెల 20 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. శ్రీ పి. వెంకటస్వయ్యగారు ముఖ్యుడాగా శ్రీ గోవిందస్వామి అధ్యక్షత వహించారు. కడప హుసేన్ బాబా దళంవారు బుర్రకథ చెప్పారు.

గ్రామకమ్యూనిస్టుశాఖసభలు

దోనికుర్మపల్లి

కోనకొండ తాలూకా దోనికుర్మపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ మహాసభ ఈనెల 18 న జరిగింది. సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వి. నారాయణ గారు పాల్గొన్నారు. శాఖ కార్యదర్శిగా కొనుకోట శ్రీనివాసగారిని, సహాయకార్యదర్శిగా చింతలపూడి వేణుగారిని, కోశాధికారిగా కొర్విలింగయ్యగారిని ఎన్నుకొన్నారు.

చింతలపల్లి

చింతలపల్లి గ్రామ కమ్యూనిస్టు శాఖ ఈనెల 16 న సమావేశమయింది. 45 మంది పార్టీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. శ్రీ మద్దిశెట్టి పాపయ్య శ్రీ మద్దిశెట్టి పాపయ్యను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

కోదాడ

కోదాడ తాలూకా కోదాడలో జరిగిన కమ్యూనిస్టు సభకు తాలూకా కార్యదర్శి శ్రీ [illegible] రావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. కె. మొహియుద్దీన్ కార్యదర్శిగాను, గోపిందు, సయ్యద్, రామచంద్రప్రసాద్ డి. ఆర్. చంద్ర, బలరామరెడ్డి, మదనసిద్ధగార్లు సభ్యులుగాను కమిటీని ఎన్నుకున్నారు.

పౌడురు

గుడివాడ తాలూకా పౌడురు పట్టణ కమ్యూనిస్టుసభ 16 వ తేదీన జరిగింది. తాలూకా కమిటీ తరఫున శ్రీ బి. వి. రావు, పుట్టగుంట సుబ్బారావు, అప్పారావు, సీతారామయ్యగార్లు వచ్చారు. ఎదురుగుతో కార్యనిర్వాహక కార్యదర్శిని పట్టణ కార్యదర్శిగా తిరిగి శ్రీ కటారి రామారావుగారిని ఎన్నుకున్నారు.

పెద్దింపల్లి

పెద్దింపల్లి పట్టణ కమ్యూనిస్టు సభ్యుల, సానుభూతిపరుల సమావేశం ఈ నెల 21 వ తేదీన జరిగింది. 150 మంది సభ్యులు, సానుభూతిపరులు హాజరయ్యారు. పట్టణ పార్టీ మహాసభ అక్టోబరు మాసపు వారంలో జరపాలని నిర్ణయించారు.

రేపూడి

గుంటూరుజిల్లా పత్తిపల్లితాలూకా రేపూడి గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం ఈ నెల 12 వ తేదీన జరిగింది. శ్రీ తంగా రామయ్యగారిని కార్యదర్శిగా, మరొక ముగ్గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

పొన్నూరు

పొన్నూరు తాలూకా రేలంగాయపాలెం కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 21, 22 తారీఖులలో బండ్ల ఈశ్వరమ్మగారి అధ్యక్షతన జరిగినది. నూతన కార్యదర్శిగా శ్రీ గొండెపు బుచ్చయ్యగారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ బ్రహ్మంగారిని మరి నలుగురు కమిటీ మెంబర్లను ఎన్నుకొన్నారు.

వీరన్నపాలెం

వీరన్నపాలెం గ్రామ కమ్యూనిస్టు పార్టీ మహాసభ శ్రీ సోమేపల్లి కోటయ్యగారి అధ్యక్షతన జరిగింది. నూతన కార్యదర్శిగా శ్రీ గోరంట్ల వెంకటేశ్వర్లుగారిని సహాయ కార్యదర్శిగా శ్రీయార్లగడ్డ నాయుడమ్మగారిని ఎన్నుకున్నారు.

కాజ

ఈ నెల 14 వ తేదీన గుంటూరు తాలూకా కాజ గ్రామ కమ్యూనిస్టు శాఖ మహాసభ జరిగింది. నూతన కార్యదర్శిగా శ్రీ ఈదా నాగేంద్రడుని, సహాయ కార్యదర్శిగా శ్రీ మాదిశెట్టి సాంబయ్యను ఎన్నుకున్నారు.

బరంపురంలో శాంతిమహాసభ

బరంపురం, సెప్టెంబరు 20

చెడ్డిగుడ శ్రీ సన్యాసిరావుగారి అధ్యక్షతన శాంతి మహాసభ జరిగినది. అఖిలభారత శాంతిమండలి కార్యనిర్వాహక సభ్యులు శ్రీ రవీంద్ర ఉపన్యసించారు. సభకు ప్రముఖ న్యాయవాదులు, డాక్టర్లు, కళాకారులు, విద్యార్థులు పలువురు విచ్చేసినారు.

సభలు సమావేశాలు

విజయవాడ తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గ సమావేశం తే 30-9-58 (ఆదివారం) పగలు 12 గంటలకు విజయవాడలోని సంఘ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

పశ్చిమ గోదావరి జిల్లా యువజన సంఘం కార్యకర్తల సమావేశం తణుకు ఆఫీసులో అక్టోబరు 2వ తేదీన జరుపబడును. యువజన కార్యకర్తలంతా 12 గంటలకే తణుకు చేరుకోవలెను.

* * *

అనకాపల్లి తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సంఘం విస్తృత సమావేశం 28-9-58 ఆదివారం పగలు 12 గంటలకు అనకాపల్లిలో జరుగును. వారి పక్షమున రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ చెన్నపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతన జరుగును.

* * *

అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ నాగులపల్లి గ్రామంలో అక్టోబరు 4,5,6 తేదీలలో జరుగును.

దర్శిగా తుర్రా జానకీరామయ్యగారిని, సహాయ కార్యదర్శిగా మైలా పాంసాసుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.

గన్నవరపల్లి

దేవరకొండ తాలూకా గన్నవరపల్లి కమ్యూనిస్టుపార్టీ పర్వసభ్యసమావేశం ఈ నెల 18 వ తేదీన శ్రీ బల్లా పర్వతరెడ్డి అధ్యక్షతన జరిగింది. నూతన శాఖ కార్యదర్శిగా శ్రీ కాలం నారాయణను ఎన్నుకున్నారు.

కురుమేడు

కోనకొండ తాలూకా కురుమేడు గ్రామకమ్యూనిస్టుపార్టీ శాఖ సభ్యుల సమావేశం ఈ నెల 17 వ జరుపబడినది. గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీ పి. శంకరరావుగారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ గంటి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

మత్స్య పారిశ్రామికసంఘం

పాలకొల్లు, సెప్టెంబరు 20

పాలకొల్లులో ఈనెల 14 వ మత్స్య పారిశ్రామిక సంఘం సమావేశం జరిగింది. కాపవరుండలి పర్యవేక్షకులు శ్రీ [illegible] నాయుడు అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ సి. సున్నయ్యగారు సభను ప్రారంభించారు: పాడుగ్య రేట్లకు పరిష్కారాలలో చేపలు పట్టుకొనుటకు అవకాశం యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

వీడియోట్లు కావలెను

అకర్షణీయమైన నమూనాలతో నున్న మా 1959 అఫ్ఖాన్ క్యాలెండర్లు, డైరీలకు అనుభవంగల ఏజెంట్లు కావలెను. 4 అణాల స్టాంపుతో వివరములకు వ్రాయండి.

Ajanta Art Calendar Mfg. Co., 17 Godown St., P. B. No. 255, MADRAS—1.

అకర్షణీయమైన నమూనాలతో తయారైన మా 1959 అఫ్ఖాన్ క్యాలెండర్లను, డైరీలకు మనిషి మీద ఆర్డర్లు సంపాదించుటకు అనుభవంగల ఏజెంట్లు కావలెను. 4 అణాల స్టాంపుతో వ్రాయండి.

Bharatkala Photo Offset Printers
P. B. No. 1775, Madras-1



అక్టోబర్ 2 నుండి దక్షిణ రైల్వే కార్మికుల నిరాహారదీక్ష

మద్రాసు, సెప్టెంబరు 18

దక్షిణ రైల్వేలో జరుగుతున్న అవకతవకలను, న్యాయమైన కార్మికుల కోర్కెలను అధికారులు తీర్చనందుకు, అధికారుల బలప్రయోగ చర్యలకు వ్యతిరేకంగా అక్టోబరు 2 నుండి నిరాహార దీక్ష పోరాటాన్ని నడిపేందుకు దక్షిణ రైల్వే కార్మికసంఘం వారు నిశ్చయించారు.

దక్షిణరైల్వే కార్మికుల పదకొండు కోర్కెలు గనుక సవ్యంగా పరిష్కరించబడక పోయినట్లయితే కార్మిక సంఘాలు నిరాహారదీక్షకు పూనుకోడానికి నిర్ణయించుకున్నారు. వీటిలో జూలై 21, 22 తేదీలలో సమావేశమైన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమితి తన నిర్ణయం తీసుకుంది. అతి సామాన్యమైన ఈ కోర్కెలను పరిష్కరించడానికి చాల వ్యవధి కూడ యివ్వబడింది. అయినాగాని అధికారులకు యింతవరకు తీరుబడి లేకపోయినట్లున్నది. పోనీ ఈ విషయంలో ప్రభుత్వానికి అదనపు ఖర్చు అవుతుందా అంటే ఏమాత్రం కాదు.

దక్షిణ రైల్వేను మండలాలుగా విభజించడంవల్ల యిటు కార్మికసంబంధాలలో గాని, అటు ఉద్యోగ నిర్వహణా శక్తి పాలనాంశాలలో గాని మార్పులు వచ్చాయా అంటే అదేమీ కాదు. అందువలన యీ పథకం విఫలమైనదని కార్మిక సంఘం అభిప్రాయపడుతోంది. మీరుమిట్టాని మండల విభజనలా పంతకం పట్టిన మంత్రి పేష్టయింది.

పెట్రోల్ గ్రాంటు చేయడం విషయంలోగాని, బదిలీలు, పోస్టింగ్స్, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, క్రొత్త సర్దుబాటు, వసతిసౌకర్యాలు మొదలైన ఉద్యోగుల నిత్యజీవితానికి సంబంధించిన అన్నిరకాల విషయాలలో ఇలాగే జరుగుతోంది. ఇలా జరగకుండా అనేక విషయాలలో కార్మికులకు పోవలసి వస్తోంది.

లంచగొండితనం, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి నానాటికి పెరిగిపోతున్నాయి. ఫలితంగా మామూలుగా జరిగిపోయే కార్యాలయాలు పనులకు విఘాతం కలుగుతోంది.

అలేగా ఏవో సాకులుచూపి అధికారులు బలప్రయోగం వినియోగించి కార్మికుల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నారు. ఉదాహరణకు కారణంలేని సస్పెన్షన్లు, శిక్షలు విధించి, కాలనిర్ణయం లేకుండా సస్పెండ్ చేయడం పరిపాటైంది. అంతేగాక. ఉద్యోగులపై కక్షతీర్చుకునేందుకై వారిని ఎక్కడికో భామతెలియని మారుమూల ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారు. అదిగాక, కార్మికసంఘ కార్యకలాపాలను అణచివేయడం రోజురోజుకి ఎక్కువవుతోంది.

అధికారుల్ని కలుసుకొని కోర్కెల్ని వివరించుకోడానికి కార్మికులకు అవకాశం యివ్వకపోవడం ఘనితంగా డిపార్టుమెంట్లలో లంచగొండితనం ఎక్కువవుతోంది.

దక్షిణ రైల్వే కార్మికోద్యోగులు కోరుతున్న ముఖ్యమైన కోర్కెలు: ప్రయాణ భత్యం, వార్షిక ఇంక్రిమెంట్లు, ప్రావిడెంటు ఫండు సౌకర్యం మొదలగునవి. ఇవి చిరకాలంగా ఉన్నవే. అధికారులు తక్షణమే పూర్వస్థితిని పరిశీలించడం; డి. పి. ఓ ఆఫీసులలో ఒక రిజిస్టర్ వుండాలి, డి. పి. ఓ. గాని, ఏ పి. ఓ. లేక తదితర అధికారులైనా కార్మికుల ప్రతినిధులు తమను కలుసుకుని మాట్లాడడానికి అవకాశం యివ్వాలి; ప్రమోషన్ల విషయంలో సీనియారిటీనే గణనలోకి తీసుకోవాలి; ప్రమోషన్ విషయంలోనో, లేదా ప్రత్యేక పరిస్థితులలోనో, తప్ప మరో భాగాన ప్రాంతానికి ఉద్యోగుల్ని బదిలీ చేయకూడదు; వైద్యసౌకర్యాలు ప్రత్యేక ఉద్యోగానికి పరిపడని వ్యక్తికి యిలో ఉద్యోగ మేదైనా చూపాలి; ఖాళీలు వుండకుండానూ, తగిన విధానాలతో పనుండానూ ఎప్పటికప్పుడు నింపడం ద్వారానూ ఏవో రాజకీయ కారణాలతూపి ఉద్యోగం నుండి తొలగించబడ్డ కేసుల్ని, సస్పెండ్ లోవున్న కేసుల్ని సమీక్షించి న్యాయబద్ధమైన విచారణకు పెట్టాలి, ఎన్నికైన కార్మిక ప్రతినిధులతోనూ, అధికార ప్రతినిధులతోనూ కలిపి సమిష్టి కమిటీలను ఏర్పరచాలి.

ఈ వైజ్ఞానికమైన కోర్కెలను తీర్చకపోతే కార్మిక నాయకులు శ్రీ కె. ఎ. నరసయ్య, విశ్వనాథం నిరాహారదీక్ష కూర్చుని దక్షిణ రైల్వే కార్మిక సంఘంవారు హెచ్చరిస్తున్నారు.





కమ్యూనిస్టు లాయర్ల విడుదల

యు. పి హైకోర్టు తీర్పు

అలహాబాద్, సెప్టెంబరు 26

యు పి ప్రభుత్వం తమను చట్ట విరుద్ధంగా అరెస్టు చేసిందని అలహాబాద్ హైకోర్టు ముందు హెబియస్ కార్పస్ పిటీషన్ పెట్టుకున్న కమ్యూనిస్టు లాయర్లు శ్రీ వీరభద్ర ప్రతాప్ సింగ్, శ్రీ తేజ్ బహదూర్ సింగ్‌లను నేడు అలహాబాద్ హైకోర్టు విడుదలచేసింది.

కోర్టుఖర్చులక్రింద ఒక్కొక్కరికి 300 రూపాయలు యు పి. ప్రభుత్వం చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది

వీరిద్దరినీ యు. పి ప్రభుత్వం నిర్బంధించడం న్యాయవిరుద్ధమని; అందుచే వారిని వెంటనే విడుదల చేయాలని హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో ప్రకటించారు.

సెప్టెంబరు 9న వీరభద్రప్రతాప్ సింగ్, తేజ్ బహదూర్ సింగ్ లిద్దరూ ఆజాంగఢ్ కోర్టులో తమ పౌరధర్మం నిర్వర్తిస్తూండగా పోలీసులు వారంటులేకుండా వీరిని అరెస్టు చేశారు

కమ్యూనిస్టు న్యాయవాది శ్రీ జగదీశ్ ప్రసాద్ సింగ్‌ను, రైతు సంఘ కార్యకర్త శ్రీ నజీముల్ హాజ్‌ను కూడా హెబియస్ కార్పస్ పిటీషన్ మీద అలహాబాద్ హైకోర్టు నేడు విడుదల చేసింది

పాకిస్తాన్‌కు రష్యా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 26

తూర్పు ఆసియాలో సామ్యవాదులు ఆడుతున్న జూదంలో పాకిస్తాన్ పాల్గొనడం క్షేమంలో చాలా తీవ్రమైన విపరిణామాలకు గురి కాగలదేకనుందని సోవియట్ పైనికపత్రిక రెడ్‌స్టార్ నేడు పాకిస్తాన్‌ను హెచ్చరించింది

రెడ్‌స్టార్ రాసిన వ్యాసాన్ని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రచురించింది

పాకిస్తాన్‌లో అమెరికావారు అణ్వాయుధ స్థావరాలను, రాకెట్ స్థావరాలను నెలకొల్పుతున్నారనీ, దానివల్ల ప్రమాదం సంభవిస్తుందనీ సోవియట్ ప్రభుత్వం ఏప్రిల్ 14న హెచ్చరించింది. ఇప్పుడు అమెరికావారు వియత్నామ్‌పై అణుయుద్ధానికి తయారవుతున్న ఈ సమయంలో ఆవాటి హెచ్చరిక యింత ప్రధానమైనదో వ్యక్తపరుస్తోంది అని ఆ పత్రిక రాసింది.

ఫ్రెంచి రాజ్యాంగంపై ఆల్జీరియాలో వోటింగు

ఆల్జీర్స్, సెప్టెంబరు 26

ఆల్జీరియాలో నూతన ఫ్రెంచి రాజ్యాంగంపై నేడు వోటింగు మొదలయింది. ఇది మూడు రోజులపాటు సాగుతుంది

ఈ వోటింగులో పాల్గొనవద్దని ఆల్జీరియా విప్లవకారులు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

రాజధానిలో డబుల్ డెక్కర్ బస్సులకు ఉద్వాసన

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాదు, సెప్టెంబరు 26

ఇప్పటికి 18 సంవత్సరాలుగా హైద్రాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో నడుస్తున్న డబుల్ డెక్ బస్సులు పూర్తిగా పోతాయనీ, వాటిస్థానే కొత్తడబుల్ డెక్కర్లను యింకా తెప్పించబోరనీ రోడ్ రవాణా కార్పొరేషన్ వారు చెప్పినట్లు పి టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు ఇప్పుడు ఉభయనగరాల్లోను ఇలా టిబస్సులు 25 నడుస్తున్నాయి

డబుల్ డెక్ బస్సులు అన్ని రోడ్డు మీద నడవడానికి అవకాశంలేదు. కాబట్టి ఇకపైన కార్పొరేషన్ వారు సింగిల్ డెక్ బస్సులనే తెప్పిస్తారనీ, మూడు సింగిల్ డెక్ బస్సులకు అద్దెరిచ్చారనీ పి. టి. ఐ. విలేఖరి తెలుపుతున్నాడు.

ఇప్పుడు జంటనగరాల్లో మొత్తం 124 బస్సులు నడుస్తున్నాయి. వీటికి తోడుగా మరో 80 కొత్త బస్సులను కూడా నడపడానికి కార్పొరేషను నిర్ణయించారు ఈ కొత్త బస్సులలో ప్రతి బస్సులోనూ 42 మంది కూర్చోడానికి, 22 మంది నిల్చోడానికి చోటుంటుంది.

రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం పి పాయ్ నేడు పత్రికలవారికి తెలిపిన అంశాలను గురించి విశాలాంధ్ర విలేఖరి వ్రాసిన వివరాలివి :

కార్పొరేషనువారు 104 బస్సులకు ఆర్డరిచ్చారు. ఇందులో 40 బస్సులను ఆల్విన్ వారు, మరో 40 బస్సులను ఏర్‌క్లోవారూ యిస్తారు ఈ ఏర్‌క్లో సంస్థవారి వెంగుళూరు విభాగం ఫ్యాక్టరీకి సబ్ కంట్రాక్టర్లు మీ సెలకు 10 బస్సులు చొప్పున అప్పగించడం మొదలు పెట్టారు ఆల్విన్ వారింకా బస్సులను అప్పగించడం మొదలు పెట్టలేదు

ప్రస్తుతం వున్న బస్సులన్నింటికీ పక్క బస్సులు పనికిరావు

రైల్వేబోర్డువారు 50 లక్షల రూపాయలవరకూ మదుపుపెట్టడానికి ఒప్పుకొన్నారు అది వస్తే రవాణా కార్పొరేషను అవసరాలు చాలా తీరుతాయి

రవాణా కార్పొరేషను వారూ ఆంధ్ర ప్రభుత్వానికీ, రైల్వే బోర్డుకూ 3.1 నిష్పత్తిలో వుంటాయి. ప్రభుత్వ వాటాధనం రెండుకోట్లకు పైగా వుంది. అం ఎక్కువభాగం ఆస్తిరూపంలో వుంది. దాన్ని రోడ్డు రవాణా శాఖవంటి రోడ్డురవాణా కార్పొరేషన్ వారు దఖలుపరచుకొన్నారు.

త్వరలోనే కృష్ణాజిల్లాలో వరుసగా అరవై బస్సులు నడపడానికి రోడ్డు రవాణా కార్పొరేషనువారు నిర్ణయించారు

కొత్త రూట్లు

కొత్త రూట్లను గురించి ఆర్. టి డి వారు ఇలా ఒక ప్రకటన చేశారు :

అక్టోబరు 25వ తేదీనుంచీ తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రూటులనుంచి ఆర్. టి. సి బస్సులు నడుస్తాయి

హైద్రాబాద్ విశేషాలు

కార్పొరేషన్ ఏర్పరచిన సహాయనిధి

హైద్రాబాద్, సెప్టెంబరు 25

హైద్రాబాద్‌లో వరదలు, అగ్నిప్రమాదాలు, ఇళ్ళు కూలిపోటం, అంటువ్యాధులు మున్నగు ఆపాత్కాలాలలో నష్టపడినవారికి సహాయం చేసే నిమిత్తం కార్పొరేషన్ వారు పదిలక్షలరూపాయలతో సహాయ నిధి నెలకొల్పనున్నారని ఏర్పాటుచేశారు.

ఈ నిధికి మరింతగా ధనాన్ని సేకరించేనిమిత్తం అక్టోబరు 4 న తేదీ, రాష్ట్రపర్వదినం సమక్షంలో "ఫ్యాన్సీ డ్రెస్ షో"ను కార్పొరేషన్ వారు ఏర్పాటుచేస్తున్నారు.

ఈ నిధి నిర్వహణకు మేయర్, కార్పొరేషన్ స్థాయీసంఘం అధ్యక్షుడు, కమిషనర్, మరిద్దరు కార్పొరేషన్ సభ్యులతోకూడిన సంఘాన్ని నియమించారు. సభ్యులను కోఆప్ట్ చేసుకొనే అధికారాన్ని ఈ సంఘానికి వదిలారు.

"స్యూయేజ్ ఫారమ్" కార్మికుల సమ్మె

హైద్రాబాద్, సెప్టెంబరు 25

హైద్రాబాద్‌లోని అంబర్‌పేటలోగల "స్యూయేజ్ ఫారమ్" కార్మికులు అధికవేతనాలను కోరుతూ అక్టోబరు 18వ తేదీనుంచి సమ్మె ప్రారంభించబోతున్నారు. (వి. వి)

మోటారు కార్మిక వివాదాలు

హైద్రాబాద్, సెప్టెంబరు 26

పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు చెందిన ఆంధ్ర పబ్లిక్ బస్సు సర్వీసు యజమానులు ఆ కంపెనీలో పనిచేస్తున్న గుమాస్తాను తొలగించిన ఫలితంగా ఏర్పడిన వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు

అలాగే గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన ఏ పి జి 140 బస్సు యజమానులు శ్రీమతి వి. లక్ష్మీకి బస్సులో పనిచేస్తున్న కార్మికునికి మధ్య రేగిన వివాదాన్ని కూడా గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు. (వి వి)

పేదప్రజలలో భూదాహం

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వివరణ

హైద్రాబాద్, సెప్టెంబరు 25

గ్రామాలలో భూములులేని పేద ప్రజలు భూములకోసం పరితపించి పోతున్నారనీ, ఖమ్మం నియోజకవర్గంలో ఇటీవల తాను 'పాదయాత్ర' జరిపిన సందర్భంలో పేదలలోని భూదాహమంతో తాను కష్టంగా గ్రహించ వలిగానని శాసనసభ్యురాలు శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మగారు నేడిక్కడ చెప్పుకొచ్చారు

భూమిలేని నిరుపేదలు అనేకమంది భూములు ఇప్పించమంటూ తమకు వినతిపత్రాలు సమర్పించారని ఆమె తెలిపారు.

అందుచేత ప్రజలలో చెప్పుకోదగిన భూదాహంలేదంటూ శాసన సభలో కొందరు చేస్తున్న వాదనలు సరికాదని ఆమె అన్నారు.

సహకార పత్రాలు

ప్రభుత్వ గుడిసెలను పేదలకుపంచిపెట్టి, సహకార వ్యవసాయక్షేత్రాలను స్థాపించాలని ఈ సందర్భంలో శ్రీ లక్ష్మీకాంతమ్మగారు సూచించారు.

వ్యవసాయానికి అవసరమైనపెట్టుబడి రైతులకు భూ ఖండాలు అంతరంతకు చిన్నవిగా మారిపోతున్నాయి జనాభా పెరుగుతోంది ఇట్టి పరిస్థితులలో సహకార వ్యవసాయ పద్ధతి ఒక్కటే ఉత్తమ మార్గమని ఆమె వివరించారు.

సమాజ వికాస కేంద్రాలలో తొలుత సహకార వ్యవసాయక్షేత్రాలను ప్రారంభించటం జరుగుతుందని ఆమె సూచించారు.

హరిజన వాడలలో పాఠశాలలు స్థాపించాలని చాలామంది హరిజనులు కోరుతున్నారని కూడా ఆమె తెలిపారు. (వి వి.)

అమెరికా రాయబారిగా నియమించిన జాన్ కాబాట్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చాగ్లాస్థానే హెచ్. కె. చయబానీ నియమించబడినారు.

హోం మంత్రితో నంబూద్రిపాద్ భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

ప్రణాళిక సంఘంలో చర్చలు జరపడానికి యిక్కడికి వచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం ఎస్ నంబూద్రిపాద్ నేడు హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్‌ని కలుసుకొన్నారు.

తాను లాంఛనంగా శ్రీ పంత్‌ని కలుసుకొన్నట్లు శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. అంతే కేరళపై లోక్ సభలో ప్రజాసోషలిస్టు పార్టీ వారు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై తాము స్థూలంగా చర్చించామనికూడా ఆయనచెప్పారు.

శ్రీ అశోక్ మెహతా ప్రతిపాదించిన వాయిదా తీర్మానం విషయంలో ప్రజాసోషలిస్టుల ఆరోపణలను ఖండిస్తూ తా నింతకుముందే హోంమంత్రి పంతకు లేఖలు పంపానన్నారు.

హోంమంత్రికి పంపిన ఒక టెలిగ్రాంలో తాను వీరి వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ మీ మా మనసానీ తప్పిన హక్కుల తీర్మానాన్ని ప్రస్తావించి ఆ టెలిగ్రాం సహకారమైనదనీ, పార్లమెంటు సభ్యులపై దుర్భాషలు ఆరోపించడం తన అభిమతం కాదనీ ఇంతకుముందే తాను స్పష్టంచేసిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

కేరళపై డాక్టర్ కె. బి. మీనన్ ప్రతిపాదించిన తీర్మానం విషయంలో ఆ పత్రాల సన్నింటినీ పరిశీలించిన మీదట తగుజవాబును హోంమంత్రికి పంపగలనని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

ప్రణాళిక సంఘంవారిని కలుసుకొన్నమీదట శ్రీ నంబూద్రిపాద్ రేపు తిరువనంతపురానికి బయలుదేరుతారు.

యూరప్‌లోని కొన్ని దేశాలలో ఆధ్యాత్మిక దృష్టిలో సోషలిజాన్ని పరిశీలించుతున్నట్లు తన విదేశ పర్యటన సందర్భంలో గమనించానని శ్రీ జయప్రకాశ్ తెలిపారు.

అమెరికన్ సేనలు అనవసరం

సూతన ప్రధాని హెచ్చరిక

బీరూట్, సెప్టెంబరు 26

లెబనాన్ ఆంతరంగిక వ్యవహారాల్లో విదేశీయుల జోక్యాన్ని ఏమాత్రమూ సహించబోమని లెబనాన్ నూతన ప్రధాని రషీద్ కరామీ నేడొక ప్రకటన చేశారు. ఇతర అరబ్ దేశాలతోను, బాందుంగ్ దేశాలతోను తమ దేశ సంబంధాలను బలపరచడానికి తాను పాటుపడగలనని ఆయన స్పష్టంచేశారు.

కరామీమంత్రిమండలం రేపు ఉదయం అధ్యక్ష భవనంలో ప్రమాణ స్వీకారం చేస్తుంది. ఈ మంత్రిమండలంలో మొత్తం ఎనమండుగురు సభ్యులున్నారు.

ప్రమాణ స్వీకారం అయిన వెంటనే తాను అమెరికా రాయబారి మెక్‌లింటాక్‌ని కలుసుకొని లెబనాన్ నుంచి అమెరికా సేనలను ఉపసంహరించే సమస్యపై చర్చిస్తానని కరామీ పత్రికలవారితో చెప్పారు.

త్వరలోనే తాను పార్లమెంటు విశ్వాసాన్నికూడా కోరగలనని ఆయన ధీమాగా చెప్పారు.

ఇక్కడ అమెరికా సేనల ఉనికి మా జాతీయసమస్య. వాటినివెంటనే ఉపసంహరించాలని మా ప్రభుత్వం కోరనున్నది అని ఆయన అన్నారు

ఈ సేనల ఉపసంహరణ విషయంలో ఇప్పటికే చర్చలు సాగుతున్నాయని, కాని రేపు ప్రమాణ స్వీకారం చేసేవరకు తాను ప్రధాన మంత్రిగా వ్యవహరించడానికి వీలు లేదనీ ఆయన చెప్పారు.

లెబనాన్ భద్రతకు అమెరికా సేనల అవసరం లేకపోతే తన దృష్టి విశ్వాసమన్నారు.

అరబ్ దేశాల వ్యవహారాల్లో విదేశీయుల జోక్యానికి లెబనాన్ ఒక స్థావరంగా వినియోగపడుతూ వచ్చింది కాని కొత్త మంత్రిమండలం అధికారంలోకి వచ్చినతర్వాత ఈ ఆటలింక సాగవు అని ఆయన చెప్పారు.

దేశ ఆంతరంగిక సమస్యను త్రిప్తాపించి ఈ సమస్య లెబనాన్ ప్రజలందరికీ సంతృప్తికరంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

లెబనాన్‌లోని అమెరికా సేనలు

అక్టోబరు ఆఖరున తొలగిపోగలవనే నమ్మకం

వాషింగ్టన్, సెప్టెంబరు 26

లెబనాన్‌లోని అమెరికా ఆక్రమణ సేనల ఉపసంహరణ అక్టోబరు నెలాఖరుకు పూర్తి కావచ్చునని వాషింగ్టన్‌లోని అధికార వర్గాలవారు ఈరోజే అన్నారు.

అయితే బ్రిటన్ కూడా జోర్డాన్‌లోని తన ఆక్రమణ సేనలను అదే సమయానికి వైదొలగిస్తుందని మాత్రం చెప్పలేమని వారంటున్నారు.

జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లోనూ, లెబనాన్ రాజధాని బీరూట్‌లోనూ, సిరియా ముఖ్యపట్టణం డమాస్కస్‌లోనూ విదేశ పరిశీలక దళాలనుంచడం గురించి హామర్‌షోల్డ్ తన పథకాన్ని పర్యవేక్షణ ప్రకటిస్తాడని అనుకుంటున్నారు.

రషీద్‌కరామీ విశ్వాసం

లెబనాన్‌లోని అమెరికా సేనలు అక్టోబరు నెలాఖరుకి పూర్తిగా వైదొలగగలవనే విశ్వాసాన్ని లెబనాన్ కొత్త ప్రధాని రషీద్‌కరామీ కూడా బీరూట్‌లో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ నిన్న వెలిబుచ్చారు.

అమెరికా సేనల ఉపసంహరణ విషయం తన మంత్రిత్వశాఖ చర్చించగల ప్రధాన సమస్య అని ఆయన అన్నారు.

రాజ్యాంగబద్ధమైన లెబనాన్ మంత్రివర్గం ఆదేశిస్తే వెంటనే అక్కడనుండి మా సేనలను తొలగిస్తాయని" ఐక్యరాజ్యసమితి పరిశీలకులు, దళాలూ కూడా ప్రకటనలు చేశారు. అందుచేత ఆ సేనలు త్వరలోనే తొలగిపోతాయని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

లెబనాన్‌లో ఇటీవలి తిరుగుబాటు వాతావరణంలో ఒకరయిన పారిస్ సలహాతో సమావేశాలు జరిపిన మీదట, ప్రధానిగా పత్రికా విలేఖరులతో తొలిసారి ప్రసంగిస్తూ కరామీ పైఅభిప్రాయాలను వెల్లడి చేశారని రీయుటర్ వార్త

పశ్చిమ రాజ్యాల గులాము అయిన రామాన్ ప్రభుత్వంపై ఇటీవల జరిగిన తిరుగుబాటు సందర్భంలో రీయుటర్‌లోనూ, ఇతరచోట్లా లేచిన కాల్పుగడలను తొలగించడం ప్రారంభించారనీ, గత అయిదుమాసాలుగా స్తంభించిపోయిన పౌర జీవనం తిరిగి సహజస్థితికి రావారంభించిందనీ రీయుటర్ వార్తలు తెలుపుతున్నాయి

ఐరాసలోని లెబనాన్ ప్రతినిధివర్గాన్ని మార్చడం గురించి ఆలోచన

ఐరాసలోని లెబనాన్ ప్రతినిధివర్గాన్ని మార్చడం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రధాని కరామీ పత్రికావిలేఖరులతో చెప్పారు.

లెబనాన్ ప్రతినిధి ఈ సంవత్సరానికి విరాస అధ్యక్షుడుగా ఎన్నికయిన విషయమూ, మాజీ విదేశాంశాఖ మంత్రి డాక్టర్ ఫౌద్ బుట్రోస్ ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్న విషయమూ పాఠకులకు విదితమే

కొత్త ఆల్జీరియా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని త్వరలోనే గుర్తించగలమని కూడా కరామీ అన్నారు. అరబ్బు లీగును పటిష్టం చేయాలనీ, అరబ్బు దేశాల మధ్య పర్యే సమస్యలన్నిటినీ అరబ్బు లీగులోనే పరిష్కరించుకోవాలి గాని, ఐ రా స ఎదుటికి పోకూడదనీ కరామీ పత్రికావిలేఖరులతో చెప్పారని రీయుటర్ వార్త

లెబనాన్‌లో పరిస్థితులు త్వరలోనే కుదుటబడగలవనీ, ఆపైన ఐరాస పరిశీలక బృందం లెబనాన్‌లో ఉండడం ఇక అనవసరమని దానం కట అదే గుర్తిస్తుందనీ ఆయన తెలిపారు.

లెబనాన్ పరిస్థితులు చక్కబడగానే తాను పారిస్‌కు వెళతానని కరామీ అన్నారు

ప్రజా సోషలిస్టుపార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ సురేంద్ర ద్వివేది బ్రిటిష్ ప్రభుత్వ అతిథిగా ఐరోపా యింట్లోనులో పర్యటిస్తారు.

భూటాన్ అభివృద్ధి ప్రణాళికల గురించి ప్రధానిశ్రీమతి భూటాన్ మంత్రిమండల సభ్యులతో చర్చించారు.

కలకత్తాలో ఆహార యాత్రికుల విడుదల

కలకత్తా, సెప్టెంబరు 26

కలకత్తాలో వామపక్ష పక్షాలు సాగిస్తున్న ఆహారయాత్రికులు అరెస్టు అయిన 1500 మందిని నేడు కలకత్తా మేజిస్ట్రేట్ విడుదలచేశారు

వీరిమీద తదితర చర్యలు తీసుకోదలచలేదని పోలీసు అధికారులు మేజిస్ట్రేట్‌కు నివేదించటం వలన ఈ విడుదల జరిగింది

పోతే, మరో 62 మంది ఆహారయాత్రికులను పోలీసు నిర్బంధించి బలవంతంగా మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. వీరిలో ఒక పార్లమెంటు మెంబరు, ఒక కలకత్తా కార్పొరేషన్ సభ్యుడు, సుమారు ఒక డజనుమంది రాష్ట్ర శాసన సభ్యులు వున్నారు. వీరు మేజిస్ట్రేటు చెప్పిన మరకులపై జామీనుమీద విడుదల కావటానికి నిరాకరించారు

యు. పి. లో ఆహారాందోళన

పి. ఎస్. పి. వెనకడుగు

లక్నో, సెప్టెంబరు 26

ఉత్తర ప్రదేశ్‌లో ఇప్పటికి 22 రోజులుగా సాగుతున్న ఆహారాందోళనను ప్రజాసోషలిస్టుపార్టీ వారు నేడు విరమించుకున్నారు. కాని కమ్యూనిస్టులు, సోషలిస్టులు, జనసంఘం వారు మాత్రం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

యు. పి విధాన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోకి సింగ్ నేడు తిరిగి ముఖ్యమంత్రిని కలుసుకున్న మీదట సత్యాగ్రహ విరమణ విషయమై కమ్యూనిస్టులు, సోషలిస్టులు, జనసంఘం వారు మాత్రం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

యు. పి విధాన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోకి సింగ్ నేడు తిరిగి ముఖ్యమంత్రిని కలుసుకున్న మీదట సత్యాగ్రహ విరమణ విషయమై కమ్యూనిస్టులు, సోషలిస్టులు, జనసంఘం వారు మాత్రం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

యు. పి విధాన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోకి సింగ్ నేడు తిరిగి ముఖ్యమంత్రిని కలుసుకున్న మీదట సత్యాగ్రహ విరమణ విషయమై కమ్యూనిస్టులు, సోషలిస్టులు, జనసంఘం వారు మాత్రం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

యు. పి. ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుల విడుదల

లక్నో, సెప్టెంబరు 28

ఉత్తర ప్రదేశ్ ఆహారాందోళన సందర్భంలో అరెస్టయిన 19 మంది ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖులను నేడు యు పి ప్రభుత్వం విడుదల చేసింది. విడుదలైన వారిలో ఉత్తర ప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి సభ్యులు ఎక్కువమంది వున్నారు.

రేపు యు. పి. ప్రజాసోషలిస్టు పార్టీ అత్యవసర కార్యవర్గసమావేశం లక్నోలో జరుగుతుంది.

క్విమోయ్ దగ్గర విలేఖరుల పడవకు దెబ్బ

తైపే, సెప్టెంబరు 26

క్విమోయ్ దీవిపై జరిగిన సంఘర్షణ సందర్భంలో తైవాన్ కోస్తా ఫిరంగుల కాల్పులవలనగా పత్రికావిలేఖరుల నావ ఒకటి క్విమోయ్ తీరం సమీపంలో తలకిందులయిందని కొమింటాంగు అధికారులు తెలిపారు. అందులోని ఏడుగురు పత్రికా విలేఖరులు కనబడడంలేదన్నారు. వారిలో భారత, దక్షిణ కొరియా దేశాలకూ తైవాన్‌దీవికీ చెందిన విలేఖరులున్నారట.

శూలహారిణి



వరిదా మహాలకు రేక కడుపు నొప్పులకు ప్రవిత్రిగాంచిన దివ్యౌషధము. పైవ్యాధి ఎన్నినంవత్సరముల నుంచి యున్నదో. ఎంత సోడా పుప్పు సేవించియున్నదో, ఏ వయసులో యున్నదో ఆపరేషన్ లేకనే దాగుజేయదగును

15 రోజుల మందు బరీదు రు 20/- ముందుగా రు 5/- అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల

నెల్లూరు ఫోన్ నెం. 71

బ్రాంచి:

177 గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు-1.

స్టాకిస్టులు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ.

పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము నిస్సత్తువ, నరముల బలహీనత, దడ, బ్లడ్‌ప్రజర్ వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్నివ్యాధులను హరించును రక్తపుష్టిని, గుండెకు బలమును యిచ్చును. మూత్ర దోషములను పోగొట్టును. ఆయుర్వేద వద్ధతులపై శాస్త్రీయముగా తయారుకావడినది.

ఆయుర్వేద ఇంజెక్షనుది, మందులు దొరకును.

కేటభాగు ఉచితం.

20 రోజులమందు 40 పొట్లములు రు. 15-0-0 వి. పి. 1-0-0.

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2. ఫోన్ : 818



డాజల్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, 138 కానింగ్ స్ట్రీట్, కలకత్తా-1

దక్షిణ ఇండియా ఏజెంట్లు.

మెస్సర్స్ కె. రాంసన్ & కో (1916)

226, పూనమల్లి హైరోడ్ - మద్రా - 3.

మీముందుతరంవారు లెఖాష్ అన్నారు!

మేరూ చూడండి!!

సంసారంలో చిచ్చుపెట్టిన భార్యను శిక్షించడం ఎట్లా?

ప్రతి మాట మదువరానిది!

ప్రతి చిటికి కత్తిపోటు!

మినర్వా వారి

జైలర్

(హిందీ)

సొహరాబ్ మోడీ, గీతాబాలి, నాజిరాబేగం, అభి, బైజీఇరానీ.

అనాడు సొహరాబ్ మోడీ ఇదే చిత్రంతీసి మెప్పు పొందాడు. అదే చిత్రాన్ని ఈనాడు అదే మేటి నటుడు, డైరెక్టరు, తిరిగి చిత్రంగా నిర్మించాడు.

త్వరలో వస్తూంది!

—నవయుగ

MICO

నేలలోని చీడ పురుగులను

(వాన పాములు, తవుటి పాములు) అదుపులో పెట్టడానికి

"మైకో" 20% హెవీ టాప్లోర్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ ట్రేట్ వాడండి

కట్ పరమ్పరు

"మైకో" 20% ఎన్‌ట్రిన్ ఎమల్సి ఫయబుల్ కాన్సెన్ ట్రేట్ వాడండి

నేలలోని పట్టి, చెదపురుగులకు

"మైకో" హెప్టాక్లోర్ 3% వాడండి వెంటనే వాడటానికి వీలైనది.

మొక్క పేను పురుగులకు

"మైకో" 25% పారాతియన్ — వెట్టబుల్ పౌడర్ వాడండి.

తెగుళ్ళను పోగొట్టడానికి

మైకాప్ W-50 (50% కాపర్ వెట్టబుల్ పౌడర్)

పౌడరి మిల్‌డ్యూ 'మైకో' 999 వాడండి

మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31-ఏ, నాల్తు లీడ్ రోడ్డు, మద్రాసు—1.

ఈ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు, వారి డీలర్లు ముఖ్యప్రదేశములందు గలరు. వారివద్ద మైకోసంబంధిన్నియు దొరకగలవు.

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాళ్రగడ్డ రాజగోపాలరావు, పీటురూరి బలరామమూర్తి; ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున కాళ్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 2.